స్థాపితము 1926 రిజిస్టరు నెం. ఎ 93

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 320 - :: హైదరాబాద్ శనివారం 9 - 12 - 1961 :: - 4 పేజీలు 7 నయాపైసలు

మౌలానా ఆజాద్ వైద్య కళాశాల

న్యూఢిల్లీ, డిసెం 8: కొలంబో ప్రణాళికకు చెందిన సాంకేతిక సహకార పథకం క్రింద యునైటెడ్‌కింగ్‌డమ్ ప్రభుత్వం న్యూఢిల్లీలోని మౌలానాఆజాద్ వైద్యకళాశాలకు 2100 పౌండ్ల విలువచేసే పరికరాలు సరఫరాచేయడానికి ఆమోదించింది. ఈపరికరాలు బ్రిటిష్ ప్రభుత్వం నుంచి బహుమానముగా లభిస్తున్నాయి.

ఈసమాచారం లోకసభలో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ డి.పి. కర్మార్కర్ సర్వశ్రీ ఎం.ఎల్. ద్వివేదీ, ఎస్. సి. సావంత్‌లు అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానమిస్తూ తెలియజేశారు.

క్షమాభిక్ష కోసం దరఖాస్తులు

న్యూఢిల్లీ, డిసెం 8: మరణశిక్ష విధించబడిన నేరస్తులు క్షమాభిక్ష కోరుతూ 285 దరఖాస్తులూ, తదితర ఖయిదీలవద్ద నుంచి శిక్ష తగ్గింపునకు 17 దరఖాస్తులూ 1961 జనవరి 1 నుంచి నవంబరు 30 వరకూ అందాయి

76 మంది ఖయిదీలకు మరణశిక్షను యావజ్జీవ కారాగార శిక్షగా మార్చారు. మరో ఐదుగురు యితర ఖయిదీల జైలుశిక్షను తగ్గించారు.

ఈవేళ లోకసభలో లిఖిత పూర్వకంగా సమాధానం చెబుతూ దేశీయాంగ మంత్రిత్వశాఖలో మంత్రి శ్రీ బి ఎన్. దాతార్ ఈవిషయం తెలియజేశారు.

పోర్చుగల్ లంకల విముక్తికి సకాలంలో సముచిత చర్యలు

భారత గ్రామాలపై గోవానుండికాల్పులు

జాతీయవాదుల్ని పెద్దపెట్టున అరెస్టు చేస్తున్నారటకూడా

బొంబాయి, డిసెం 8

గోవాకు ఉత్తరానగల లక్కరేకోట, దక్షిణానగల తిలమతి అను రెండు భారతీయ గ్రామాలపై పోర్చుగీసు సైనికులు నిన్న నిర్హేతుకంగా కాల్పులు ప్రారంభించారు. అయితే భారత రిజర్వు దళాలు ఆ ప్రదేశాలకు చేరుకోగానే ఈ కాల్పులు విరమించబడ్డాయి.

లక్కర్ కోటవద్ద సరిహద్దుల్లోకి మూడు పోర్చుగీసు సైనిక శకటాలు రావడం కనిపించింది. మొన్న రాత్రి కాల్పుల్లో ఎవరు గాయపడినట్లుగాని, చనిపోయినట్లుగాని తెలియరాలేదు.

గోవా వైపునగల తెరెకల్లు అను గ్రామంలో 150 మందిని భాళీచేసి పొమ్మని పోర్చుగీసు సైనికులు ఆదేశించగా వారంతా భారత సరిహద్దుల్లోకివచ్చి పునరావాస సౌకర్యాల్ని అర్థించారని బెల్గాంనుండి ఒక వార్త చేరింది. వీరు సరిహద్దుదాటి భారత ప్రాంతంలోకి వస్తున్నప్పటికీ ఎవరువారిని నిరోధించలేదట. గోవా దయ్యూ డామన్ ప్రదేశాల్లో పోర్చుగీసుయుద్ధ ప్రయత్నాలుసాగుతూనేఉన్నాయట

పంజిం సమీపంలోని డోంగ్రికి చెందిన ప్రఖ్యాత రాజకీయకార్యకర్త శ్రీపుండలిక్ బాయక్‌నుమరిన్లుగ్రిన్ పోర్చుగీసు పోలీసులు డిసెంబరు 2న స్వాధీనములోకి తీసుకొన్నారు. 12 సంవత్సరాల ఖైదు శిక్షను ఐదేళ్ళు అనుభవించిన తర్వాత శ్రీ పుండలిక్‌ను యేడాది క్రితమే విడుదల చేశారట. గోవాలో అనేకచోట్ల జాతీయ వాదుల్ని అరెస్టు చేస్తున్నారట.

నెహ్రూ ప్రకటనపై వ్యాఖ్య

నెహ్రూ నిన్నలోకసభలో గోవాపైచేసిన ప్రకటన భారత ప్రభుత్వ దురాక్రమణోద్దేశానికిమరొకశాస్త్రాణమని లిస్బన్‌లోని పోర్చుగల్ విదేశాంగ ప్రతినిధి ఒకరువ్యాఖ్యానించాడట. ఇప్పటి పరిస్థితి నెందువల్ల ఇండియా సహించలేక పోతున్నది? గత 16 సంవత్సరాల పరిస్థితికన్నా యిప్పుడువచ్చిన మార్పేమిటి? గత 16 సంవత్సరాలుగా ఉన్న పరిస్థితి ఇండియా భద్రతకు ముప్పుగా లేదా? అని కూడా అతడు సవాళ్ళు వేశాడు.

—...—

రఘునాథపురంవద్ద బస్సు ప్రమాదం

15 గురు ప్రయాణీకులకు గాయాలు

(పత్రి. వి.)

భువనగిరి, డిసెం 8

రాయగిరి. చేరియాలమధ్య నడుపబడే ప్రయివేటు సర్వీసు బస్సు ఒకటి 4వ తేది ఉదయము రఘునాథపురం దగ్గర ప్రమాదానికి గురయి బోల్తాపడింది. 15 గురు ప్రయాణీకులు గాయపడినారు. ఇద్దరి స్థితి ప్రత్యేకించి ఒక గర్భిణీస్త్రీ స్థితి ప్రమాదకరముగా ఉన్నది. వీరు భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చబడినారు. పంచనామా జరుగకుండానే ప్రమాదము జరిగిన ప్రదేశము నుండి బస్సు తొలగించబడినదట. ఇంత వరకు విచారణ జరిగినట్లు లేదని తెలుస్తున్నది.

కటాంగా సేనల లొంగుబాటే మార్గం

సమితి యుద్ధచర్యల విరమణకు షరతు

ఎలిజబెత్‌విల్, డిసెం 8

ఐక్యరాజ్య సమితి దళాలకు, కటాంగా దళాలకు మధ్య యుద్ధము విరమింపబడాలంటే కటాంగాకిరాయి సైనికులు ఆయుధాలు విసర్జించిలొంగిపోవడం తప్పనిసరి మార్గంలేదని గత రాత్రి విలేఖరుల గోష్ఠిలో సమితిప్రతినిధి ఒకరు ప్రకటించారు.

ఇప్పటి సమస్య కాంగోకుకటాంగా మధ్య సాగుతున్న వ్యవహారంకాదు. మొత్తం సమితితో సంబంధించినదై పోయిందని ఆతడన్నాడు.

కటాంగా ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతారాఅన్నప్రశ్నకాతడు ఎలిజబెత్‌విల్ లోఉన్నసమితి ప్రతినిధులు కిప్పుడు కటాంగాతో సంప్రదించే అధికారాలేమీ లేవన్నాడు. ఇప్పుడన్ని చర్యలకూ సైనికాధిపత్యం ఉంది. ఇప్పట్లో కటాంగా ప్రభుత్వం ఏమైనా ప్రతిసాధనలు తెచ్చినప్పటికీ వాటిని న్యూయార్కుకు పంపడంతప్ప తాము చేయకలిగిందేమీ లేదనికూడా ఆ ప్రతినిధి అన్నాడు.

ముఖ్యమంత్రి వద్దకు ప్రభుత్వోద్యోగుల రాయబారం

కొత్త జీతాల స్కేళ్లవిషయంలో

హైదరాబాదు, డిసెం 8

ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ ల సంఘము సెంట్రల్ సెక్రటేరియట్ అసోసియేషన్, స్టేట్ టీచర్స్ యూనియను ప్రభుత్వ 4వ తరగతి సిబ్బంది సంఘము తరపున ఒక సంయుక్త రాయబార వర్గము యీ నెల 8న ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యను కలుసుకొని ప్రభుత్వం యిటీవల సవరించి ప్రకటించిన కొత్త జీతాల స్కేళ్ళను, వాటిదృష్ట్యా తమ డిమాండ్లను (కోర్కెలను) చర్చించినట్లు తెలుస్తున్నది.

తన వద్దకు రాయబారము వచ్చిన ప్రతినిధులు తెలిపిన అంశాలను సావధానముగావిని వాటిని పరిశీలించగలమని ముఖ్యమంత్రి చెప్పారట.

రాజస్థాన్‌కు పాక్ ముస్లింల వలస

పెద్దపెట్టున జరుగడంలేదని దాతార్ ఖండన

న్యూఢిల్లీ, డిసెంబర్ 8

రాజస్థాన్ సరిహద్దు ప్రాంతాలలోకి పాకిస్తాన్‌నుండి సింధీ ముస్లింలు పెద్దపెట్టున ప్రవేశిస్తున్నారన్న సమాచారం సరికాదని హోంమంత్రాంగంలోని మంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ నేడు లోకసభలో తెలిపారు. హెచ్. సి. మాథూర్ ప్రశ్నకు సమాధానమిస్తూ గడచిన పదేండ్లలో భారత దేశంలోకి 1054 మంది ముస్లింలే వచ్చారని వీరిలో చాలా భాగం తిరిగి పాకిస్తాన్‌కువెళ్ళిపోయారనిఅన్నారు.



రష్యన్ రోదసి యాత్రికుడు మేజర్ యూరీ గగారిన్ ఈ మధ్య హైదరాబాదుకు వచ్చినప్పుడు 7వతేదిన గోల్కొండ ఖిల్లానుదర్శించాడు.

కటాంగా కిరాయి సేనల మందుగిడ్డంగులపైబాంబులు

కోల్వెజి, జోడాట్‌విల్ విమానాశ్రయాలమీద కటాంగా సేనలమీద కూడా సమితిదాడి

ఎలిజబెత్‌విల్, డిసెంబర్ 8

ఈవేళ ఉదయము సమితికి చెందిన భారతీయ కానబెరా జెట్ విమానాలు ఎలిజబెత్‌విల్ నగరము వెలుపలగల కటాంగా కిరాయి సైనికుల ఆయుధ గారాలమీద బాంబులు వదిలాయి. లియోపాల్డువిల్‌లోని సమితి భారత కానబెరా విమాన దళాధిపతి వింగ్ కమాండర్ సోరెన్ నాయక త్వాన యీదాడి జరిగింది.

తన కేంద్ర కార్యాలయము మీద నిలబడి బ్రిగేడియర్ రాజా ఈదాడిని తిలకించారు. పెద్ద ప్రేలుళ్ళు వినిపించాయి.

అంతకుమునుపే భారత జెట్ విమానాలు స్వీడిష్ విమానాలు కలిసి కోల్వెజి, జోడాట్‌విల్ విమానాశ్రయాలమీద, జోడాట్‌విల్ - ఎలిజబెత్‌విల్ రోడ్‌మీద నడుస్తున్న కటాంగా సేనలమీద కూడా బాంబులు ప్రయోగించాయి.

ఈ సమితి బాంబింగ్‌తో కటాంగా కిరాయి సైనికులు బెంబేలు పడిపోతున్నారు.

గోవాలోని గ్రామాలలో అరక్షణీయ స్థితి

బొంబాయి, డిసెంబరు 8

గోవా ప్రాంతంలోని గ్రామాల ప్రజలు రోజురోజుకూ అక్కడి పరిస్థితులు అరక్షణీయముగా మారుతున్నందువల్ల భారత భూభాగంలోకి వస్తామని సరిహద్దు అధికారులకు విన్నవించుకున్నారట.

గోవా భవితవ్యత త్వరలో తేలిపోగలదని ప్రధాని నెహ్రూ హామీ

ఎన్.జి.ఓల వేతనాలు ఇక ఎట్టి సవరింపులూ ఉండబోవని ఆర్థికమంత్రి

హైదరాబాద్, డిసెం 8

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిదృష్ట్యా ఎన్.జి.ఓల వేతనాల సవరించడం ప్రస్తుతం సాధ్యంగాదని ప్రభుత్వం భావిస్తున్నదని నేడు శాసనమండలిలో ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెల్పారు.

కరువుభత్యాన్ని మూలవేతనములో కలిపే సందర్భములో తీవ్రమయిన లోపాలు ఏమయినా ఎవరికయినా ఏర్పడిన వారి వేతనపు స్కేళ్ళ గూర్చి ప్రభుత్వం పరిశీలించగలదని వీరు అన్నారు.

.....

సాధుసుబ్రహ్మణ్యం దీక్షావిరమణ

హైదరాబాదు, డిసెం 8

తెలంగాణా ప్రాంతానికి మద్య నిషేధాన్ని అనువర్తింపచేయాలని కోరుతూ నవంబర్ 22న నిజామాబాదు జిల్లా కోటగిరిలో ఆమరణ నిరశన దీక్షను బూనిన సాధుసుబ్రహ్మణ్యం నేటి ఉదయం తమదీక్షను విరమించారని తెలుస్తున్నది.

తమ యజమానులగు 'ఓటర్ల' వద్దకు వెళ్ళనున్న ఎం. పి. లకు డిప్యూటీ స్పీకర్ సలహా

లోకసభ శీతకాల సమావేశం ముగింపు

న్యూఢిల్లీ, డిసెంబర్ 8

మనం ఊహిస్తున్న విధంగా గోవా భవితవ్యత తేలిపోవడానికి అట్టేదీర్ఘకాలంపట్టబోదని బహుశా వచ్చే రిపబ్లిక్ డే జనవరి 26వరకు గోవాపై భారతజాతీయ పతాకం ఎగురగలదని ఎందుకు ఆశించరాదని నేడు లోకసభలో ప్రధాని నెహ్రూ తమ ఆశాభావాన్ని వ్యక్తీకరించారు.

వచ్చే రిపబ్లిక్ దినోత్సవంనాటికి భారతదేశంలోని తన లంకల నుండి వెళ్లిపోవాలని పోర్చుగల్‌కు అల్టిమేటమ్ ఇవ్వాలన్న అనధికార తీర్మానాన్ని శ్రీ ఎస్.ఎమ్. బెనర్జీ ప్రధాని సలహాపైన ఉపసంహరించుకున్నారు.

పక్షంరోజుల క్రితం బెనర్జీ యొక్క ఈ అనధికార తీర్మానంపై కొంత చర్చజరిగి నేటికి వదలబడింది. పోర్చుగల్ ఈవలసలలో ప్రజల అణచివేస్తూ భారతప్రభుత్వం చర్య తీసుకునేలా చేస్తున్నదని ప్రధాని శ్రీ నెహ్రూ అన్నారు. మనం జాగ్రత్తగా ఉండి, ఏర్పడే పరిణామాల దృష్ట్యా అవసరమయిన చర్యల తీసుకుంటామని ఎట్టి చర్యల భారతప్రభుత్వంతీసుకోగలదో తాము ఖచ్చితంగా లేబ్రిచెప్పలేమని అంతా మారే పరిస్థితులబట్టి ఉంటుందని ప్రధాని వివరించారు.

లోకసభ శీతాకాల సమావేశము నేటి కార్యక్రమానంతరం నిరవధికముగా వాయిదావేయబడింది. లోకసభ యొక్క ఈ సమావేశం మూడు వారాలపాటు జరిగింది. మన దేశం వివిధ ముఖాలుగా ఎదుర్కొంటున్న ప్రమాదాలను సమస్యలను ఈ సమావేశం ప్రజలముందుకుతెచ్చి దేశీయుల జాగరితం చేసిందని డిప్యూటీ స్పీకర్ సర్దార్ హుకుంసింగ్ వ్యాఖ్యానించారు. సభ్యులకు వీరు అభినందనల తెలుపుతూ ఇప్పటిసభ్యులలో చాలామంది వారియజమానులగుఓటర్లవద్దకు త్వరలో వెళ్ళవలసి ఉన్నదని వారి విశ్వాసాన్ని తిరిగి పొందగలుగాలని వ్యాఖ్యానించారు.

"ఇంతవరకు పార్లమెంటుసభ్యులమయిన మనమంతా ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తూ వారిపేర శాసనరాజ్యాణ కార్యకలాపాల కొనసాగించామని మనం చేసిన పని నిజాయితీతో కూడుకొని ఉన్నదీ లేనిది ఓటర్లయిన వారి ముందుకువెళ్ళితేగాని తెలియరా"దని సర్దార్ హుకుంసింగ్ అన్నారు. ప్రజలకు పార్లమెంటుసభ్యులు దేశం ఎదుర్కొనే సమస్యలను వివరించి చెప్పి ఐక్యంగా శత్రువుల ఎదుర్కొనేలా చేయాలన్నారు.

ఆంధ్రప్రాంతపు హైస్కూళ్లలో సమీకృత పాఠ్యావళి

అమలు జరుపుటకు ప్రభుత్వం నిశ్చయించిందని శాసన మండలిలో విద్యామంత్రి ప్రకటన

హైదరాబాద్, డిసెం 8

రాష్ట్రప్రభుత్వ పర్యవేక్షణలో నిర్వహించబడే కొత్తగూడెం లోని సింగరేణి కాలరీల కార్మికుల కొరకార్థం సమీకృత పథకం దళవారీ కార్యక్రమం ద్వారా అమలుపరచబడుతోందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేడు శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయములో శ్రీ బి. గంగారాం అడిగిన ప్రశ్నకు చెప్పిన జవాబులో పేర్కొన్నారు కాలరీలలో ఉన్న 25 వేల మంది కార్మికులలో ఇప్పటికి 14 వేలమందికి అనుకూలమయిన ఈ పథకాల క్రింద ప్రయోజనాలు కల్పించబడ్డాయి. మిగిలిన కార్మికులకు కూడ యీ ప్రయోజనాలు అందునట్లు చూడబడుతుందని ఆయన వివరించారు.

అదేసభ్యుడడిగిన మరో ప్రశ్నకు ముఖ్యమంత్రి యిచ్చిన సమాధానంలో సింగరేణి కాలరీలలో పనిచేయు ఉద్యోగుల వినియోగార్థం యేటా 1,240 టన్నులబొగ్గు సరఫరా (పంపకం)చేయబడుతోందన్నారు.

కొన్ని దశాబ్దాలక్రితం యీ కాలరీలు నెలకొల్పబడ్డాయి. వీటిపని ప్రారంభమైనపుడు నిర్ణయించిన ప్రకారం అమలులోకి వచ్చిన యీ బొగ్గుపని పద్ధతిని యీనాటికీ పాటించటం జరుగుతోందన్నారాయన.

శ్రీ కె. ఆదికేశవులు నాయుడు అడిగినప్రశ్నకు ముఖ్యమంత్రి ఇచ్చిన సమాధానంలో తిరుపతిలోని వెంకటేశ్వర ప్లైవుడ్ మిల్స్‌ను ఒక ప్రయివేటు పార్టీకి విక్రయించటానికి ప్రభుత్వం నిశ్చయించిందని అయితే యీవిషయంలో విక్రయదస్తావేజులు నాశనకావటం మొదలయినవి పూర్తి కాలేదన్నారు. ఏ కారణం చేతనైనా ఆ వ్యాపార సంస్థతో చేసుకొన్న యీ ఒప్పందం జెడిపోతే రాష్ట్ర ప్రభుత్వమే మిల్లును తన ఆధ్వర్యాన నిర్వహించే ఉద్దేశంలో వున్నదని ఆయన తెలియజేశారు.

ఆంధ్రప్రాంతానికిచెందిన హయ్యర్ సెకండరీస్కూళ్ళలో 'సమీకృతపాఠ్యావళిని' ప్రవేశ పెట్టుటకు రాష్ట్రప్రభుత్వం నిశ్చయించిందని శ్రీడి. రామకృష్ణరావు ప్రశ్నకు విద్యామంత్రి శ్రీ ఎన్. బి. పి. పట్టాభి రామారావు చెప్పినజవాబులో పేర్కొన్నారు.

హైస్కూళ్ళకు అధికసహాయం లభించేటట్లు చేయడానికై గ్రాంట్సు-యిన్-ఎయిడ్‌కోడ్‌ను సవరించే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన వెల్లడించాడు.

భువనగిరిలో జరిగిన కాంగ్రెసు రాజకీయమహాసభలకొరకు కంట్రోల్డు కమ్యోడిటీస్ శాఖ డైరెక్టరు కటస్నుల జింక్ రేకులు సరఫరాచేశాడని వెలువడిన వార్త (అంశము) ను గురించి ప్రభుత్వానికి తెలుసునని ఈవిషయమై ప్రస్తావించిన సభ్యునకు ముఖ్యమంత్రి జవాబుచెప్పారు.

ఇప్పుడు అమలులో ఉన్న పద్ధతుల ప్రకారం కమ్యోడిటీస్ శాఖ డైరెక్టరు ఈజింక్ షీట్ల పర్మిట్లు మంజూరు చేశారని ముఖ్యమంత్రి వివరించారు.

(ఎ.ఎన్.ఎస్)

—

నేటిసాయంత్రం 3 గంటలకు మహబూబియా కాలేజి ఉన్నతపాఠశాలలో అమెరికా నేషనల్ ఎజ్యుకేషనల్ అసోసియేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ సెక్రెటరి డాక్టర్ ఎల్. డబ్లియు. ఆప్పి పత్రికా విలేఖరుల గోష్ఠి జరుపుదురు. స్టేట్ టీచర్స్ యూనియన్ యీగోష్ఠిని యేర్పాటు చేస్తున్నది.

కటాంగా సేనలపై మందుగిడ్డంగులపైబాంబులు

కోల్వెజి, జోడాట్‌విల్ విమానాశ్రయాలమీద కటాంగా సేనలమీద కూడా సమితిదాడి

ఎలిజబెత్‌విల్, డిసెంబర్ 8

ఈవేళ ఉదయము సమితికి చెందిన భారతీయ కానబెరా జెట్ విమానాలు ఎలిజబెత్‌విల్ నగరము వెలుపలగల కటాంగా కిరాయి సైనికుల ఆయుధ గారాలమీద బాంబులు వదిలాయి. లియోపాల్డువిల్‌లోని సమితి భారత కానబెరా విమాన దళాధిపతి వింగ్ కమాండర్ సోరెన్ నాయకత్వాన యీదాడి జరిగింది.

తన కేంద్ర కార్యాలయము మీద నిలబడి బ్రిగేడియర్ రాజా ఈదాడిని తిలకించారు. పెద్ద ప్రేలుళ్ళు వినిపించాయి.

అంతకుమునుపే భారత జెట్ విమానాలు స్వీడిష్ విమానాలు కలిసి కోల్వెజి, జోడాట్‌విల్ విమానాశ్రయాలమీద, జోడాట్‌విల్ - ఎలిజబెత్‌విల్ రోడ్‌మీద నడుస్తున్న కటాంగా సేనలమీద కూడా బాంబులు ప్రయోగించాయి.

ఈ సమితి బాంబింగ్‌తో కటాంగా కిరాయి సైనికులు బెంబేలు పడిపోతున్నారు.

రాయలసీమలో కరువు పరిస్థితులు

అదుపులోకి తేబడినవని శాసన మండలిలో ఆర్థిక మంత్రి వెల్లడి

హైదరాబాద్, డిసెంబర్ 8

రాయలసీమలో కాటకం ఏర్పడిన ప్రాంతాలలో పరిస్థితులు అదుపులోనే ఉన్నాయని నేడు శాసన మండలిలో ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలిపారు.

నప్లిమెంటరీ డిమాండ్లపై తొంబది నిముషాలసేపు జరిగిన చర్చకు సమాధానమిస్తూ ఆర్థిక మంత్రి ఋణ నివారణ కార్యక్రమం భారీఎత్తున చేపట్టబడిందని రైతులకు కూలిగిట్టేలా పని చూపబడుతున్నదని సరస ధాన్యపు డిపోలు తెరువబడినవని వ్యవసాయదార్లకు సేద్యపు నీటిబావుల త్రవ్వకానికి అప్పులు యివ్వబడుతున్నవని వివరించారు.

లా కమిషన్ పని సంతృప్తికరముగా సాగిపోతున్నది. రాష్ట్రంలోని అధికభాగం ప్రజలకు వర్తించే శాసనాల సమీక్షించి పరిష్కృతం చేసే పనిని ఈ కమిషన్ చేపట్టిందని వీరన్నారు. హార్ స్లీకొండల అభివృద్ధిపేర ప్రజాధనం వ్యయం చేయబడుతున్నదన్న విమర్శకు సమాధానముగా అన్ని అంశాల పరిశీలించే వేసవిలో విశ్రాంతి కేంద్రంగా దీనిని అభివృద్ధి పరచాలన్న నిర్ణయం తీసుకోబడిందని యీ కొండపై కొన్ని సర్క్యూట్ భవనాల నిర్మించడముతో పాటు విద్యుచ్ఛక్తి మంచినీటి సరఫరా ఏర్పాట్లు పూర్తి చేయబడినవని తెలిపారు.

తొలుత సప్లిమెంటరీ డిమాండ్లపై చర్చను ప్రారంభిస్తూ ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ కె. వెంకయ్య గుంటూరు జిల్లాలో పెద్ద నందిపాడు హైలెవెల్ కానల్ నిర్మాణానికి ప్రభుత్వం డబ్బు మంజూరు చేయనందుకు విచారాన్ని వ్యక్తం చేశారు. శ్రీమతి ఐ. సరస్వతిదేవి మాట్లాడుతూ గుంటూరు ఆస్పత్రిలో శిశువును కుక్క ఎత్తుకోపోయిన సంఘటన విచారణకై ప్రభుత్వం వేసే కమిటీలో ఒక శాసన సభ్యునికూడా చేర్చాలన్నారు. మన రాష్ట్రంలో కేన్సర్ చికిత్సకయి కనీసం మరో ఆస్పత్రిఉండాలనిసూచించారు.

జాతీయ విద్యావిధానాన్ని రూపొందించుటలో ఉపాధ్యాయ సంఘాల పాత్ర

స్టేట్ టీచర్స్ యూనియన్ సెమినార్‌లో శ్రీ ఎం.పి. పాయ్ ఉద్ఘాటన

హైదరాబాదు, డిసెంబరు 8

ఆంధ్రప్రదేశ్ స్టేట్ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యమున మహబూబియా కాలేజి ఉన్నత పాఠశాలలో నేడు చర్చావేదికను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ యంపి. పాయ్ ప్రారంభిస్తూ జాతీయ సర్వతోముఖాభివృద్ధికి, భావిపౌరుల విధినిర్వహణ, క్రమశిక్షణకు పాఠశాలలోతొలి ప్రాయము నందు తగు పునాదులను కలుగచేయుటలో ఉపాధ్యాయులకు జాతినిర్మాతలుగ ప్రముఖ స్థానముగలదనిఅన్నారు. విద్యార్థులలో హెచ్చుమీరుచున్న క్రమశిక్షణా రాహిత్యమునకు కారణము వారి దృక్పథములో పూర్వమున్న ఆధ్యాత్మిక తత్వము, సంస్కృతులు లోపించుటయేనని భావించారు. ప్రారంభోత్సవమునకు శాసనమండలి సభ్యులు శ్రీ వి. పి. రాఘవాచారి అధ్యక్షతవహిస్తూ ఉపాధ్యాయ సంఘములు విద్యాప్రమాణములను అభివృద్ధిచేయుటకు, ఉపాధ్యాయుని ప్రతిపత్తిని హెచ్చించుటకు తగుకృషి చేయవలెనని సలహాయిచ్చారు. యునైటెడ్‌స్టేట్స్ నేషనల్ ఎజ్యుకేషన్ అసోసియేషన్ డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ సెక్రెటరీ డాక్టర్ ఎల్. డబ్లియు. ఆప్పి, శ్రీమతి ఆప్పీలకు యూనియన్ అధ్యక్షులు శ్రీ రామచందర్ సింగ్ స్వాగతంతెలిపారు. శ్రీ ఆప్పీ ఆంధ్రప్రదేశ్ స్టేట్ టీచర్స్ యూనియన్ దేశములో ఉన్న ఉపాధ్యాయుల సంఘములలో అత్యుత్తమ స్థానము వహించినదని తన అభిప్రాయమును ప్రకటిస్తూ అభినందించారు. యూనియన్ జనరల్ సెక్రెటరీ శ్రీ సి. రామయ్య, శ్రీ ఆనందరావు అభివందనములు సమర్పించారు.

మధ్యాహ్నం డాక్టర్ ఎన్. వి. తీర్థ అధ్యక్షతన జరిగినసమావేశంలో శ్రీ వామనరావు అంజుట్కా సెమినారుకు సంబంధించిన వర్కు పేపరును చదివారు. డాక్టర్ ఆప్పీ తన ప్రసంగంలో అమెరికాలో ఉపాధ్యాయుల సంఘములు స్థానికస్థాయిలో మిక్కిలి పటిష్ఠముగ ఉన్నవనియు, ప్రతి ఉపాధ్యాయుడు స్వచ్ఛందముగ సంఘములో సభ్యుడనియు, సంఘముల సిఫారసులకు రాష్ట్రకేంద్ర ప్రభుత్వములు తగువిలువయిస్తాయని తెలిపారు శ్రీ వి. పి. రాఘవాచారి స్టేట్ టీచర్స్‌యూనియన్ సాధించినకృషిని విజయాలను వివరిస్తూ, ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయుని ప్రతిపత్తి హెచ్చించుటలో నిరంతరము నిమగ్నమైనదని తెలిపారు. సెమినార్ నాలుగు విభాగములై డాక్టర్ తీర్థ, శ్రీ యస్. కృష్ణారావు, శ్రీ గంగారాంరెడ్డి, శ్రీ వి. శ్రీకృష్ణమూర్తి గ్రూపు లీడర్లుగ చర్చలు జరిపిరి.

ఖాదీ గ్రామ పరిశ్రమల బోర్డు సవరణ బిల్లు

రాష్ట్ర శాసనసభ ఆమోదం

హైదరాబాద్, డిసెం 8

రాష్ట్ర శాసన సభ నేడు ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల బోర్డు సవరణల బిల్లును అమోదించింది. ఈ బిల్లును అనుసరించి బోర్డు చైర్మన్ గా గ్రామ పరిశ్రమల మంత్రి స్థానే మరొకరు నియమింపబడుతారు.

బోర్డుసభ్యుల సంఖ్యను పదహారు నుండి ఏడుగురుకి ఈ బిల్లు తగ్గిస్తున్నది. ఈబోర్డు కార్యకలాపాల నిర్వహణలో తోడ్పడేందుకు అడ్వయిజరీ కౌన్సిల్ ఏర్పాటుకు గూడా అవకాశం ఇస్తున్నది. ఈబిల్లుకు ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్య ప్రతిపాదించినరెండు స్వల్పసవరణల లఘుపరిశ్రమలమంత్రి అంగీకరించారు. అవి ఈబోర్డుకు ఐదుగురు అనధికార సభ్యులు శాసన సభ నుండి ఎన్నుకో బడాలని బోర్డుసలహా మండలికి అసెంబ్లీనుండి 12 మంది కౌన్సిల్ నుండి నలుగురూ ఎన్నుకో బడాలనేవి.

శ్రీ సుందరయ్య ఈ బోర్డులో ప్రాతిపదికాల సభ్యులకు ప్రాతినిధ్యము యివ్వాలని కోరారు. బోర్డుసభ్యులకు ఖాదీమీద విశ్వాసము ఉండాలన్న నియమం ఉండగూడదని ప్రజల ఆర్థిక సమస్యల పరిష్కారానికి ఖాదీ ఉత్పత్తి ఒక్కటే మార్గమన్న అభిప్రాయాన్ని తమ పార్టీ అంగీకరించందని ఇప్పుడు శాసనసిందర్లా బోర్డుకు అలాట్ చేసే డబ్బు సరిగా వినియోగించ బడుతున్నదీలేనిదీ చూడటమేపని అభిప్రాయపడినారు.

ఈ బిల్లు ఆమోదింప బడిన తర్వాత వ్యవసాయ విశ్వవిద్యాలయ బిల్లు చర్చకు రావలసి ఉండెను. త్వరపడి ఈబిల్లును ప్రస్తుత సమావేశములో ఆమోదింప చేయడం బాగుండదన్న ప్రతిపక్ష సభ్యుల అభిప్రాయముతో తాము ఏకీభవిస్తున్నామని అందువల్ల దీనిని ప్రస్తుతం సభా పరిశీలనకు తేవడములేదని రాష్ట్ర వ్యవసాయమంత్రి తెలిపారు.

—

5 గురు విద్యార్థులకు రోటరీ స్కాలర్‌షిప్పులు

హైదరాబాద్, డిసెంబర్ 8

స్థానిక రోటరీక్లబ్ స్కాలర్‌షిప్పులు అవార్డుల కమిటీ యీ క్రింద పేర్కొనబడ్డ 5 గురు విద్యార్థులకు 1961-62 విద్యాసంవత్సరంలో నెలకు రూ.25లచొప్పున విడివిడిగా స్కాలర్‌షిప్పులు మంజూరుచేసింది. శ్రీ బాలకిషన్ బి.యి. (మెకానికల్ విభాగం 4వ సం॥ విద్యార్థి) శ్రీ కె. అప్పారావు బి.యి. (టెలీకమ్యూనికేషన్స్ విభాగం 4వ సంవత్సరం) మహ్మద్ అజామ్, వ్యవసాయశాఖ యం. ఎస్సీ (అఖరు సంవత్సరం). శ్రీ గుండారెడ్డి సైన్సు యం.ఎస్సీ (జువాలజీ), శ్రీ టి. సీతారామరావు యం.ఎస్సీ. రసాయనశాస్త్ర శాఖ అఖరు సంవత్సరం.

రోటరీక్లబ్ త్వరలో హైస్కూలు జంట నగరాలలోని విద్యార్థుల నాటకాల పోటీలను, కాలేజీ విద్యార్థుల వక్తృత్వ పోటీలను నిర్వహించ సంకల్పించింది పోటీలలో గెలుపొందిన విద్యాసంస్థలకు రోటరీ షీల్డులు, బహుమతులు అందచేయబడతాయని తెలుస్తున్నది.

వివాహములలో కానుకల కొఱకు

నావల్ కరాన్— బనారస్ మరియు

ఇతర పరిశుద్ధమైన సిల్కు చీరెలు

శారీస్ ల్యాండ్

లో ఎన్నుకోండి!

48, బషీర్ బాగ్ రోడ్,

గాంధిమెడికల్ కాలేజీ ఎదుట. హైదరాబాద్- (ఆం ప్ర)

(Bahar) ఫోన్: 35444.

వరద ప్రాంతాలకు పాలపొడి

న్యూఢిల్లీ, డిసెం 8. భారతదేశంలోని వరదబాధితులకు గాను అమెరికా సాంకేతిక సహకార సంస్థ 125 చిన్నటన్నుల (2.5 మిలియను పౌనుల) పాలపొడిని యివ్వడానికి అంగీకరించినదనీ, ఆసంస్థ వద్ద ఆ పాలపొడి ఇప్పుడు లేనందున భారతదేశంలోని ప్రపంచ శిశు సంక్షేమ అధికారులు ఆ మొత్తాన్ని సాంకేతిక సంస్థకు అప్పుగా ఇచ్చినారనీ అందులో 950 టన్నులు ఆయా రాష్ట్రాలు ప్రభుత్వాలకు కేటాయించారనీ, దక్షిణ ప్రాంతంలో మద్రాసుకు 250 టన్నులూ, కేరళకు 150 టన్నులూ, మైసూరుకు 150 టన్నులూ ఇవ్వడం జరిగినదనీ కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ డి.పి. కర్మార్కర్ సిన్న లోక్ సభలో శ్రీ పి. జి. దేవ్ ప్రశ్నకు ఇచ్చిన లిఖిత సమాధానంలో తెలియచేశారు.

.....

మెథడిస్టు బాయ్స్ హైస్కూలు

శాసనసభలో స్వల్పవ్యవధిప్రశ్న

హైదరాబాద్, డిసెం 8

మెథడిస్టు బాయ్స్ హైస్కూలు మేనేజిమెంట్ రాష్ట్ర విద్యాశాఖ యొక్క ఆదేశాల ప్రకారం యీ సంవత్సరంలోనైనా ఉల్లంఘించేపక్షంలో ప్రభుత్వం ఆపాఠశాలను మూసి వేయించడానికి వెనుకాడబోదని నిన్న రాష్ట్రశాసనసభలో ఒక స్వల్ప వ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ విద్యాశాఖ మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు తెలిపారు. ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య ఈ ప్రశ్న వేశారు. ఈ పాఠశాల నుండి కొందరు ఉపాధ్యాయులు తొలగింపబడినారు. ఈ స్కూలు నిర్వహణ గూర్చి పూర్తి రిపోర్టు తెప్పించబడుతున్నదని మంత్రి మాచించారు.

—.....

ఆర్. మెహర్ అధ్యక్షతన బోనస్ కమిషన్

రాజ్యసభలో ప్రభుత్వ తీర్మాన ప్రవేశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 8

పారిశ్రామిక సంస్థల్లోని కార్మికుల బోనస్ సమస్యను పరిశీలించి తగు సూచనలు చేయుటకు ఒక కమిషన్‌ను నిన్న భారతప్రభుత్వం ప్రకటించింది. అధ్యక్షులు:- శ్రీ ఆర్. మెహర్ తోబాటు శ్రీయుతులు ఎం. గోవిందరెడ్డి ఎమ్. పి. డా॥ బి. ఎన్. గాంగూలి, ఎస్. ఆర్. వానవద్రా, ఎస్. వి. డాంగే, ఎం. పి. ఎస్. దండేకర్, డి. శాండిల్య యిందు సభ్యులుగా నుంటారు. కమిషన్ కేంద్రకార్యాలయం బొంబాయిలో నుంటుంది.

కమిషన్ నేర్పాటు చేయుటకు భారతప్రభుత్వం చేసిన తీర్మానం నిన్న రాజ్యసభలో ప్రవేశ పెట్టబడినది.

తేయాకు పరిశ్రమ ఉద్యోగులు

కార్మికుల సహాయానికి సిఫారసు

న్యూఢిల్లీ, డిసెం 8

మద్రాస్, కేరళ, మైసూర్ రాష్ట్రాలలోని తేయాకు తోటలలో పనిచేసే కార్మికులు గుమాస్తాలకు ఈ నెల మొదటి తేదీ నుండి కొంత కార్మిక సహాయాన్ని సిఫారసుచేస్తూ తేయాకు పరిశ్రమపై కేంద్ర ప్రభుత్వము ఏర్పరచిన వేతన నిర్ణాయక కమిటీ సిఫారసు చేసింది.

ఈ కమిటీ సిఫారసుల ప్రకారం ఒకొక్కరి రోజు కూలీ 8 నయాపైసల నుండి పదిహేను నయాపైసలవరకు పెరుగుతుంది. గుమాస్తా ఉద్యోగులకు నెలకు పదిరూపాయలు వారి వేతనములో పెరుగుతుంది.

ఆజాద్ కాశ్మీర్‌లో పత్రికలపైతీవ్రనిఘా

శ్రీనగర్, డిసెంబర్ 8

ఆజాద్ కాశ్మీర్ ప్రాంతపు లోయ ఖుర్షీద్ ప్రభుత్వానికి వ్యతిరేకముగా ముస్లిం కాన్ఫరెన్స్‌వారు ఉద్యమము ప్రారంభించినందున అక్కడి పత్రికలపై తీవ్రంగా సెన్సార్ షిప్ నిబంధనలు విధించినట్లు తెలిసింది. ముజఫరాబాద్‌లో సాగుతున్న ముస్లిం కాన్ఫరెన్స్ ఉద్యమాన్ని గురించి యేమీ ప్రకటించరాదని పత్రికలకు ఆదేశాలివ్వబడ్డాయి.

ఆజాద్ కాశ్మీర్ ప్రాంతపు 'హెరాల్డ్' వారపత్రిక వచ్చేవారంనుండి ఆజాద్ కాశ్మీర్ రాజకీయ వార్తలేమీ ప్రచురించ బోమని నవంబరు 26 పత్రికలో ప్రకటించి పాఠకులకు క్షమాపణ కోరినదనీ, పాఠకులకు విజ్ఞప్తి చేసింది.

ముజఫరాబాద్‌లో కొన్ని వందల మంది అరెస్టవుతున్నారట.

ప్లవ సం॥ మార్గశిర శు॥ విదియ
రా. 1-34 మూల సా 5-19
ప వ 3-48 మొ: 6-19 వరకు
రా వ 2-20 మొ: 9-50 వరకు
(శాలివాహన శకము: 18-9-1883)
9-12-1961 శనివారము

"శౌర్యమునను వృద్ధ సంసేవలనను తపమునను యుదాత్త తా నిరూఢి గలిగి మమ్ము సరకుగాఁ గొనకున్నాఁడ వేమికతము దీని నెఱుఁగఁ జెపుమ."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

9 డిసెంబర్ 1961
శని వారము

ఆసియా దేశాలతో జపాను సంబంధాలు

—(o)—

భౌగోళికముగా చూచిన చో జపాను ఆసియా ఖండములోని దేశము. ఆసియాలోని యితర దేశములన్నిటి కంటెను జపానుదేశము ఆర్థికముగా మిక్కిలి అభివృద్ధిచెందియున్నది. పారిశ్రామిక, శాస్త్రీయ, సాంకేతిక రంగములయందు అద్భుతమైన విజయాలను సాధించిన పాశ్చాత్య రాజ్యాల స్థాయిలో జపాను దేశమును గణింపవచ్చును. జనసంఖ్యలో మన దేశములోని ఉత్తర ప్రదేశ రాష్ట్రముకంటె కొంచెము మాత్రమే పెద్దదియైన జపాను దేశము యింతటి అభివృద్ధిని సాధించుట ఆశ్చర్యకరమైన విషయమని చెప్పవలెను. భూకంపములు, అగ్నిపర్వతములు, సముద్రపుతుఫానులవంటి ప్రకృతి వైపరీత్యములచే జపానుదేశమునకు యెప్పుడును యేదోవొక నష్టము కలుగుచునే యుండును. వీటికితోడు రెండవ ప్రపంచ సంగ్రామము వలన జపాను దేశమునకు తీరని వినాశనము కలిగినది. హిరోషిమా, నాగసాకి నగరాలపై అటంబాంబును ప్రయోగించుట వలన ఉత్పన్నమైన విషపూరితమైన అణుధూళి నేటికిని అచ్చటి ప్రజలను రోగపీడితులుగా చేసి బాధించుచున్నది. పసిఫిక్ మహాసముద్రములో అమెరికా మరియు సైబీరియా ప్రాంతములలో రష్యా జరుపుచున్న అణ్వస్త్ర పరీక్షల వలన జపాను దేశముపై అణుధూళి మిక్కిలిగా ప్రసరించి భయాందోళనలకు కారణమగుచున్నది. ఇన్ని కష్టనష్టములు, తీవ్ర ప్రతిబంధకాలు ఉన్నప్పటికిని జపానుదేశము అభివృద్ధి పథమున పురోగమించు చుండుట ఆదర్శప్రాయమైనది. అయితే జపానుదేశము ఒక విషయమున మాత్రము మిగతా ఆసియాదేశములను నిరుత్సాహపరచుచున్నది; ఆసియాలోని పొరుగు దేశాలతో కంటెను. పాశ్చాత్య రాజ్యాలతోనే జపానుసన్నిహిత సంబంధాలను యేర్పరచుకొని యుండుట యీ నిరుత్సాహమునకు కారణమని చెప్పవలెను.

ప్రాచీన కాలమునుండియు జపానుదేశమునకు ఆసియాలోని యితర దేశాలతో గాఢమైన సాంస్కృతిక సంబంధాలు యేర్పడియున్నవి. ఆధ్యాత్మికముగ, సాంస్కృతికముగ భారతదేశముయొక్క ప్రభావము, ముఖ్యముగ జపానుదేశముపై స్ఫుటముగా కనుపించుచున్నవి. బౌద్ధమతము ప్రాతిపదికగా యేర్పడిన సాంస్కృతిక సంబంధములు జపాను—భారతదేశముల మధ్య గాఢ మైత్రికి దోహదము కావించినవి. ఆధునిక కాలమున కూడ వ్యాపార, వాణిజ్య రంగములయందు భారతదేశము వంటి పొరుగు దేశాలతో జపాను దేశమునకు విడదీయరాని సంబంధాలు యేర్పడియున్నవి. అంతర్జాతీయరంగమున భారతదేశము అవలంబించుచున్న విధానాలకు జపాను అనుసరించుచున్న విధానాలకు చాలా సామ్యములున్నవని చెప్పవచ్చును. స్వాతంత్ర్యము లభించిన తరువాత మనదేశమునకు జపానుదేశమునకు మధ్య సంబంధాలు వివిధమైన ఒడంబడికల ద్వారా మరింత సన్నిహితమైన వని తలచవచ్చును. అందువలన ఆసియాలోని దేశాలతో జపానుదేశము వేరుపడి విడిగా ఉండుట సాధ్యముకాని పనియనియే భావించవలెను. ఇటీవల జపానుప్రభుత్వము యీవిషయమును గ్రహించిన సూచనలు కనుపించుచున్నవి. కొద్దిరోజుల క్రిందట జపాను ప్రధాని శ్రీ ఇకెడా భారతదేశము, బర్మా, పాకిస్థాన్, తాయిలాండ్ దేశాలలో పర్యటన సలిపిన తరువాత ఆసియాలోని పొరుగుదేశాలతో దగ్గరి సంబంధాలను యేర్పరచుకొనవలసిన అవసరమును యింకను దృఢముగా గుర్తించినట్లు తెలియుచున్నది. ఇట్టిసంబంధములవలన ఆర్థికముగా వెనుకబడిన దేశాలకు సహాయము లభించుటతోపాటు జపాను దేశముయొక్క ప్రయోజనములు కూడ నెరవేరగలవు. దక్షిణఆసియా ప్రత్యేకించి ఆగ్నేయ ఆసియా దేశాలకు ఇతోధికమైన ఆర్థిక, సాంకేతిక సహాయమును అందించ వలెనని జపాను ప్రధాని శ్రీ ఇకెడా గట్టిగా భావించుచున్నట్లు టోకియోనుండి వచ్చిన వార్తలు వెల్లడి చేయుచున్నవి. ఇది మిక్కిలిఆశాజనకమైన, అభినందనీయమైనపరిణామము. ఆసియాదేశముగా జపానును ఆలోచించి ఆసియాలోని యితర దేశాలతో స్నేహ సంబంధాలను సుదృఢము కావించుకొనగలదని ఆశించుచున్నాము.

జనవరిలో భద్రతా సంఘానికి కాశ్మీర్ సమస్య

పాకిస్థాన్ నివేదించగలదట

న్యూయార్క్, డిసెం 8

ఐక్యరాజ్యసమితి భద్రతా సంఘానికి కాశ్మీర్ సమస్యను వచ్చేజనవరిలో ఎప్పుడో పాకిస్థాన్ నివేదిస్తుందని లాభి వర్గాలవారనుకుంటున్నారు.

ఇదైనా ఎవరెలా వ్యాఖ్యానిస్తారో ఎవరెలా అభిప్రాయం వెల్లడిస్తారో తెలుసుకోడానికి ఉద్దేశించినప్రచారమే కావచ్చునని రాజకీయ పరిశీలకులనుకుంటున్నారు.

ఒకవేళ జనవరిలో కాశ్మీర్ సమస్యను పాకిస్థాన్ భద్రతా సంఘానికి నివేదించడమే న్యాయమైతే దానికి ఈ దిగువ హేతువులు ఉండవచ్చునంటున్నారు:

(1) చాలామంది ప్రతినిధులు కాశ్మీర్ సమస్య నిస్తేజమైపోయిందనుకుంటున్నారు. కాబట్టిదాన్ని పునర్నవీకరించడం, (2) కెన్నెడీ- అయూబ్ చర్చలు విఫలించడం దానితో పాటు నెహ్రూ – కెన్నెడీ చర్చలు విజయవంతం కావడం, (3) ఈ అవకాశంగా ఇండియా తన కటాంగా విధానముపై కావిస్తున్న విమర్శకు బ్రిటన్ ప్రతి విమర్శకు పూనుకొంటుంది. (4) ఐక్యరాజ్యసమితిలో ఇండియా సాధించిన ఉన్నత గౌరవస్థాయిపట్ల ఆసూయ.

కాశ్మీర్ సమస్య పాకిస్థాన్‌కు అనుకూలముగా పరిష్కారమైతే దానికి వ్యతిరేకముగా సంయుక్త కృషి జరపగల అవకాశముంటుందని అమెరికన్ వర్గాలకుపాకిస్థాను నూరిపోస్తున్నదట.

శాసన మండలి ప్రశ్నోత్తరాలు:

58-59 లో 3195 అగ్నిప్రమాదాలు: సింగరేణి వాటాలు

హైద్రాబాద్, డిసెం 7

సింగరేణి కాలరీల కంపెనీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాటాలు ప్రస్తుతము అధికంగావున్నవని శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య చెల్లించారు.

ఉత్పత్తిని శీఘ్ర ప్రణాళికాకాలంలో పెంచు నుద్దేశముతో కేంద్ర ఆర్థిక సహాయ పథకం క్రింద భారత ప్రభుత్వము అధిక వాటాలను తీసుకొనుటకుద్దేశాన్ని తెలిబుచ్చింది: ప్రస్తుతం యీవిషయం రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల పరిశీలనలో నుందని ఆయన తెలిపారు.

ముఖ్యమంత్రి శ్రీసంజీవయ్య శ్రీ రామకృష్ణారావుకు సమాధానమిస్తూ 16,500 టన్నులసల్ఫ్యూరిక్ ఆమ్లమును 50,000 టన్నుల సూపర్ ఫాస్ఫేటును సాలీనా ఉత్పత్తి చేయుటకు ఆంధ్రఫర్టిలైజర్సులిమిటెడుకు లైసెన్సు యీయబడిందని, 1960 లో ఉత్పత్తి కూడ ప్రారంభమైందని, ఫ్యాక్టరీ నుండి దుర్వాసన వస్తుందను మాటయతులేవీ రాలేదని చెప్పారు.

1958-59లో రాష్ట్రమందు 3,195 అగ్నిప్రమాదాలు జరిగినవని తత్ఫలితముగా రు. 82,19,723 నష్టమైందని, ప్రమాదాలవల్ల నష్టపడినవారికి రు.7,49.049 యీయబడినవని శ్రీ పి.వి. రమణయ్యకు ముఖ్య మంత్రి తెలిపారు.

1755 మిషనరీ, 9898ఎయిడెడ్ ఎలిమెంటరీ నాన్-మిషన్ పాఠశాలలను ప్రభుత్వం యింతవరకు వశపరచుకున్నది. ఇంకా 1664 మిషనరీ: 679 నాన్ మిషనరీ పాఠశాలలు స్వాధీనపరచుకోవాల్సి యున్నవని విద్యామంత్రిస్థానే శ్రీ పి. రంగారెడ్డి ఒక ప్రశ్నకు జవాబిచ్చారు.

శాసనసభ్యులుజిల్లాపరిషత్తు, పంచాయత్‌సమితి అధ్యక్ష పదవులలోనుండగూడదను ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో నున్నది. అందువల్ల 16 గురు పరిషత్తు ధర్మాధ్యక్షులు, 11 గురు సమితి అధ్యక్షులు పదవులను వదలుకోవాల్సి వస్తుందని శ్రీరామకృష్ణయ్యకు మంత్రి తెలిపారు. శాసనసభలో మంత్రి ఒక సభ్యునకు సమాధానమిస్తూ శాసన సభ్యులు సమితులకు, పరిషత్తులకు అధ్యక్షులుగా యుండి శాసన సభా సమావేశాల సందర్భమున బాధ్యతలను క్రమంగా నిర్వర్తించలేకపోవుచున్నారని అందువల్లే శాసన సభ్యులు ఆ పదవులు చేపట్టకుండా నిషేధించుటకుద్దేశించబడిందని చెప్పారు. ఆంధ్ర విశ్వవిద్యాలయ కళాశాలలలో సాయంత్రపు తరగతులు ప్రారంభించు విషయం పరిశీలనలో నున్నదని మరో ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. పెక్కు ఎమ్.బి.బి.ఎస్. డాక్టర్ల పర్వీసులు యెన్నో కారణాలవల్ల రెగ్యులరైజ్ చేయబడలేదని యింకొక సభ్యునకు ఆయన సమాధానమిచ్చారు.

మహిళా అధ్యక్షతగల సమితి

శాసనసభలో ప్రణాళిక మంత్రి ఒక సభ్యునకు సమాధానమిస్తూ రాష్ట్రములో మహిళా అధ్యక్షత కలిగిన సమితి (ఆత్మకూరు, మహబూబ్‌నగర్ జిల్లా) ఒకటివుందని, హరిజనుడు అధ్యక్షతకలిగిన సమితి యేదీ లేదని తెలిపారు.

హైద్రాబాద్ నగరాన్ని "ఎ"తరగతి నగరంగా అప్‌గ్రేడు చేయు ప్రతిపాదనవుందని స్థానిక పరిపాలన మంత్రి శ్రీమందుముల నరసింగరావు శ్రీవేమయ్యకు తెలిపారు.

రష్యా రు. 60,000 పోలియో వాక్సిన్, కెనడా, రు.25,000 వాక్సిను ను ఉచితంగా ఆంధ్ర ప్రదేశ్‌కు లభింపజేసినవని శ్రీ పి. రంగారెడ్డి ఒక ప్రశ్నకు సమాధాన మిచ్చారు.

సమితి విమానాలకు బాంబులు

సప్లయి చేయాల్సిందిగా బ్రిటన్‌కు అభ్యర్థన

లండన్, డిసెం 8

కాంగోలో పనిచేస్తున్న ఐక్యరాజ్య సమితి విమానాల వాడుక నిమిత్తము బాంబుల్ని సప్లయి చేయాల్సిందిగా సమితినుండి బ్రిటన్‌కు అభ్యర్థనఅందిందని తెలుస్తున్నది.

ఈ బాంబులు ఇండియా వైమానికులు నడుపుతున్న కాన్‌బెర్రా జెట్ విమానాలకు అవసరంగాఉన్నాయట. ఈ అభ్యర్థన బ్రిటిష్ ప్రభుత్వ పరిశీలనలో ఉందట.

ఢిల్లీకి మలయా రాజు దంపతుల రాక

న్యూఢిల్లీ, డిసెం 8

మలయా రాజు యాంగ్‌డిపెర్టూన్ అగాంగ్, రాణి రాజవరమేశ్వరి నేటి ఉదయం ఐ. ఎ. ఎఫ్ వైమానంలో బొంబాయినుండి ఢిల్లీచేరారు.

మేజిస్ట్రేటు అధికారాలు

హైద్రాబాద్, డిసెంబర్ 8

క్రిమినల్ ప్రొసీజర్‌కోడ్ నిబంధనల క్రింద, ప్రభుత్వం రాష్ట్రంలోని యీక్రింద పేర్కొన్న తరగతుల అధికార్లను మొదటి తరగతి మేజిస్ట్రేట్లుగా నియమించినది.

1. జిల్లాలలో జిల్లా కలెక్టర్లందరూ, 2. జిల్లాలలో జాయింట్ కలెక్టర్లు, జిల్లా కలెక్టర్ల పర్సనల్ అసిస్టెంట్లందరూ, 3. రెవెన్యూ డివిజనులలో రెవెన్యూ డివిజనల్ అధికార్లందరూ, 4. ఆయా రెవెన్యూ డివిజనులలో వాటిపై స్వయంగా ఆజమాయిషీ వహిస్తున్న సబ్ కలెక్టర్లందరూ, 5. సెషన్స్ డివిజన్లలో అదనపు జిల్లా సెషన్స్ జడ్జిలందరూ, 6. మున్సిఫీలలో మున్సిఫ్ మేజిస్ట్రేట్లందరూ. రాష్ట్రంలోని తహశీల్దార్లూ, జుడిషియల్ సెకండు క్లాస్ మెజిస్ట్రేట్ల నందరినీ కూడా ప్రభుత్వం రెండవ తరగతి మేజిస్ట్రేట్లుగా నియమించింది. రాష్ట్రములోని మొదటి తరగతి మేజిస్ట్రేట్లయిన జిల్లా కలెక్టర్లందరినీకూడ ప్రభుత్వము ఆయా జిల్లాలలోజిల్లా మెజిస్ట్రేట్లుగా నియమించింది. రాష్ట్రములో మొదటి తరగతి మెజిస్ట్రేట్లయిన జాయింట్ కలెక్టర్లు, జిల్లా కలెక్టర్ల పర్సనల్ అసిస్టెంట్లు. ఆదనపు జిల్లా, సెషన్స్ జడ్జిలనందరినీ కూడా ప్రభుత్వం ఆయా జిల్లాలలో అదనపు జిల్లా మేజిస్ట్రేట్లుగా నియమించింది. జిల్లా మేజిస్ట్రేటుకు వుండే అధికారాలన్నీ వీరికి వుంటాయి. ఆయా సెషన్స్ డివిజన్లలోని రెండవ తరగతి లేదా మూడవతరగతి మేజిస్ట్రేట్లలో ఎవరి చేతనైనా విచారణ చేయబడి శిక్షింపబడిన వ్యక్తుల అప్పీళ్ళను పరిశీలించడానికి రాష్ట్రంలోని అదనపు సెషన్స్ జడ్జీలందరికీ ప్రభుత్వం అధికారం జచ్చింది. రాష్ట్రంలోని సబార్డినేటు జడ్జీలందరూ తమతమ సెషన్స్ డివిజన్లలోని సెషన్స్ కోర్టులలో అసిస్టెంటు సెషన్స్ జడ్జీలుగా నియమించబడినారు.

బ్రిటన్ మధ్యవర్తిత్వ వార్త ఖండన

లండన్, డిసెం 8

గోవా సమస్యపై ఇండియాపోర్చుగల్ దేశాల మధ్య రాజీకుదర్చడానికి బ్రిటన్ తన సుహృద్భావ ప్రయత్నాలు సాగిస్తుందన్న వార్తను బ్రిటిష్ విదేశాంగ ప్రతినిధి ఒకరు గత రాత్రి ఖండించాడు.

ఈ సందర్భముగా బ్రిటన్–ఇండియాల మధ్య యేమీ పత్ర వ్యవహారం సాగలేదని కూడా ఆతడన్నాడు.

—...

రెండునెలల్లో 104 సార్లు సరిహద్దుల ఉల్లంఘన

పాకిస్థాన్ జరిపినట్లు రాజ్యసభలో వెల్లడి

న్యూఢిల్లీ, డిసెం 8

గడచిన అక్టోబరు, నవంబరునెలల్లో పాకిస్థాన్ కాశ్మీర్ యుద్ధవిరమణ రేఖను గాని ఇండియా పాకిస్థాన్ సరిహద్దును గాని మొత్తం 104 సార్లు ఉల్లంఘించినట్లు నిన్న రాజ్యసభలో సమాచార మంత్రి డా॥ బి. వి. కేస్కార్ తెలిపారు. యీ సంఘటనలలో ఒకరు చనిపోయారు. నల్గురు గాయపడ్డారు, రు. 800 విలువగల ఆస్తి నష్టమైనదని కూడా ఆయన చెప్పారు.

...—

ఆంధ్ర నాటక కళా పరిషత్తు ఆహ్వాన సంఘ సమావేశం

గుంటూరు, డిసెం 8

ఆంధ్ర నాటక కళా పరిషత్ 22 వ ఆహ్వాన సంఘ సమావేశము యీనెల 2వ తేదీన గుంటూరులో ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ నడింపల్లి వెంకట లక్ష్మీనరసింహారావు గృహమందు జరిగింది. వార్షికోత్సవములకు సంబంధించిన కార్యక్రమాలపములు చాలా చురుకుగా జరుగుచున్నవి. ఈఉత్సవములను జయప్రదముగా జరుపుటకు "స్టేజి కమిటీ" నొకదానిని శ్రీయుతులు మందపాటి రామలింగేశ్వరరావు, జూపూడి యజ్ఞనారాయణ, నల్లి వీసు శ్రీనివాసరావు, జి. వి. నరసింహదాసు, గుళ్ళపల్లి ఆది శేషయ్య, టి. వి. జి. కృష్ణమూర్తితో ఏర్పాటు చేయబడినది. ఈ ఉత్సవములకు మైసూరు మహారాజాను రుక్మిణీ అరండేలును ఆహ్వానించినట్లు రూఢిగా తెలియుచున్నది.

(ఒ. వి)

'గురజాడను మనజాతీయ కవిగా గుర్తించాలి'

ఉస్మానియా ఆర్ట్సుకళాశాలవారు జరిపిన వర్ధంతిసభలో శ్రీ దేవులపల్లి రామానుజరావు అభ్యర్థన

హైద్రాబాదు, డిసెంబరు 8

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్సు అండ్ కామర్సు కళాశాలతెలుగు సారస్వత సమితి ఆధ్వర్యాన నవ వేదీన గురజాడ వర్ధంతి జరిగింది. ఈ సమావేశానికి శ్రీదేవులపల్లి రామానుజరావు అధ్యక్షత వహించారు. శ్రీ అబ్బూరి రామకృష్ణరావు, శ్రీమతి నాయని కృష్ణకుమారి ప్రసంగించారు. శ్రీరాజారెడ్డి అతిథులను పరిచయం చేశారు.

శ్రీదేవులపల్లి రామానుజరావు తమ అధ్యక్షోపన్యాసంలో సంఘసంస్కరణ, వ్యవహారిక భాషదృష్టిలో పెట్టుకొని శ్రీగురజాడవారు తమ రచనలు సాగించారనీ వారువాడోపవాదాలలో ఎన్నడూ పాల్గొనలేదనీ రచనల ద్వారానే తమ అభిప్రాయాలను ప్రచారం సాగించారనీ ఏభైసంవత్సరాలు ముందుకు చూడగలిగిన దృష్టి వారిదనీ ఈనాటి సాంఘికస్థితి, విశ్వమానవతావాదంవారు ఆనాడే తమ రచనల్లో వ్యక్తీకరించారనీ అన్నారు. "దేశమును ప్రేమించుమన్నా" గీతం ఏజాతికీ ఏదేశానికి చెందినదికాదు. ఈ సర్వప్రపంచంలో ఎవరైనా ఎక్కడైనా వాడుకోవచ్చు. గురజాడను జాతీయకవిగా మనం గుర్తించాలి అని ఆయన పేర్కొన్నారు.

శ్రీఅబ్బూరి రామకృష్ణరావుప్రసంగిస్తూ: సాహిత్య విమర్శకు అంతఃకరణమే ప్రమాణమన్నారు. సమాన ధర్మం కూడా అవసరం. గురజాడ వ్యావహారిక భాషావిషయకంగా, గిడుగు రామమూర్తిగారు చేసినకృషి నంతా తమ రచనలద్వారా సఫలం చేశారన్నారు. సంఘంలోఉన్న లోటుపాట్లు, అవకతవకలు, సహజ సుందరంగా, సున్నితమైన హాస్యంతో చిత్రించాడనీ గురజాడ నాటకంలో వ్రాసిన భాష ఊహించి వ్రాసిందికాదనీ తాను విన్న భాషఅనీ అదికూడా చాలా రసవంతంగా ప్రయోగించారనీ ఏరికోరి చక్కని నుడికారాన్ని సాధించారనీ ఈయాభై సంవత్సరాల్లో ఇంత చక్కని నుడికారం గల నాటకం రాలేదనీ ఉదాత్తమైనభావాలువ్యావహారిక భాషలో వ్యక్తంచేయవచ్చునని నిరూపించారనీ శ్రీఅబ్బూరి రామకృష్ణరావు అన్నారు. చివరి దశలో గురజాడలో వైరాగ్యం కలిగినట్లు "లంగరెత్తుము" అన్న పద్యములో మనకు కన్పిస్తుంది. ప్రపంచంలో మహారచయితలందరూ చివరిదశలో ఇలాగే నిర్వేదం పొందారు. తన రచనలలో ఈప్రపంచంలోని ఒకళకలాన్ని మనకు చూపించారు. ఈనాడు తెలుగుదేశములో నాటకంచూచి ఆత్మవిమర్శ చేసుకొని, లోటుపాట్లు సవరించుకొనే స్థితికింకా ప్రజలు రాలేదు. అవాది నుంచీ మనదేశంలో ఒక మంచి సంప్రదాయమున్నది. "సర్వేజనానికి సుఖినోభవంతు" అన్నది. మాతృత్వాన్ని దేశానికి ఆరోపించడం మన సంప్రదాయం కాదనీ సరియైంది కాదని పెద్దలు చెప్పగావిన్నాను. నాకుసరియైందికాదని అనిపించింది. "జననీజన్మభూమిశ్చ స్వర్గాదపిగరీయసీ"అన్న దివ్యక్రింద్రంలో నుంచి వచ్చిందో తెలియదు. ఆంధ్రమాత, భరతమాత అని ఈరీతిగా ఒక అభిమానాన్ని పెంచుకున్నారంతా. కాని ఒక్క అప్పారావుగారు మాత్రం అతి విశాలమైన దృష్టితో దేశమును ప్రేమించుమన్నా"అనేగీతంవ్రాశారు. ఇది సర్వప్రపంచానికి సంబంధించిన గీతం. ఆయన మహాకవి మహామతిఅని శ్రీఅబ్బూరి తీర్మానించారు.

శ్రీమతి నాయని కృష్ణకుమారి ప్రసంగిస్తూ ఈసందర్భంలో మహాపురుషుల గొప్పలు చెప్పగలమేకాని చూడడం కాక వారి గుణాలు మననంచేసుకోవడం అవసరమన్నారు. వ్యక్తిగతమైన ద్వేషాలు మరచిపోయివారి సాహిత్యంలో ఉన్న గుణగణాలు గ్రహించడం నేర్చుకోవాలనీ ఈనాడు వ్యక్తిగత ద్వేషాలలో సాహిత్యాన్ని కలుషితం చేయడం జరుగుతున్నదనీ అన్నారు.

కన్యాశుల్కం నాటకంలో పూర్వలాక్షణికులు పెట్టిన నియమాలు మనకు కన్పించకపోవచ్చు. ఈనాటకం ముఖ్యముగా ఉత్తర రామచరిత్ర, అభిజ్ఞాన శాకుంతలం మొదలైన సంస్కృత నాటకాలు దృష్టిలో పెట్టుకొని చదవకూడదు. ఈనాటకంలో అన్నీ అతి సామాన్యమైన సంఘటనలు, సన్నివేశాలు చిత్రింపబడినవి. విశాఖజిల్లాలోని మాండలిక భాషను ఆధారంగా తీసుకొని చక్కని హాస్యంతో నాటకం వ్రాయబడింది. ఇతర నాటకాల్లో మాటలు తూచి తూచి వాడుతారు. ఇందులో శ్రీశ్రీఅన్నట్లు సంభాషణలో మనమూహించరాని వేగం సాధించారు. ఈసంభాషణలవేగం, సినిమాకు కూడా అందదేమో! వీరేశలింగంగారి హాస్యం కత్తిపెట్టి పొడిచినట్లు ఉంటుంది. గురజాడవారి హాస్యం చక్కిలిగింతలు పెట్టినట్లు ఉంటుంది. ఈనాటకంప్రభావం సామాజికులమీద కన్పించక పోవడానికి కారణం, అతి తేలికైన హాస్యంవల్లనే అనుకుంటాను. అదికొంచెం కఠినంగా ఉంటే ఆప్రయోజనం సాధించేదేమో! ఇటు గిడుగు భాషావాదం, కందుకూరి సంఘ సంస్కరణవాదం రెండూ తమ రచనలద్వారా ప్రయోగాత్మకంగా, సాధించారు. ఈనాటకము అజరామరమైంది"అని ఆమెఅన్నారు.

శ్రీ దేవులపల్లి రామానుజరావు గురజాడవారి కన్యాశుల్కం నాటకం ఎడిట్‌చేసే బాధ్యత సాహిత్య ఎకాడమీ శ్రీరామకృష్ణరావుగారికి అప్పగించిందని ప్రకటించారు.

సమితి అధ్యక్షులు శ్రీరాజారెడ్డి వందన సమర్పణలతో కార్యక్రమం ముగిసింది.

బ్రిటన్, ఫ్రాన్స్, బెల్జియంలపైఆరోపణలు

భద్రతా సంఘం పరిశీలించాలని రష్యా ప్రతిపాదించవచ్చు

న్యూయార్కు, డిసెం 8

కాంగోలో సమితి తీసుకుంటున్న చర్యలపట్ల బ్రిటన్, ఫ్రాన్స్, బెల్జియములు సరిగా సహకారం నెరపకపోవడం పరిధ్యం సాగిస్తున్నాయన్న ఆరోపణలమ భద్రతా సంఘ పరిశీలనకు ప్రతిపాదింపవచ్చునవి నేడురష్యా సూచన ప్రాయంగా తెలిపింది.

ఈ మూడు దేశాలు, ఇతర వలస రాజ్యాధిపత్యంగలరాజ్యాలూభద్రతా సంఘ నిర్ణయాలను అమలు కాకుండా చూస్తూ విధ్వంసకాండకు పూనుకుంటున్నట్లు రష్యా ప్రతినిధి జోరిన్ నిన్న ఒక పత్రాన్ని మిగిలిన ప్రతినిధి వర్గాలకు అందజేశాడు.

మంత్రిణికి తప్పుడుసమాచారం అందజేసిన అధికారులు

చర్య తీసుకోగలనని అసెంబ్లీలో ముఖ్యమంత్రి వివరణ

హైద్రాబాద్, డిసెంబర్ 8

నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయములో ఒక ప్రశ్నకు సాంఘిక సంక్షేమ మంత్రిణి శ్రీమతి మాసూమా బేగం ఒక విధముగా జవాబిస్తే అనుబంధ ప్రశ్నలకు జవాబుగా ముఖ్యమంత్రి ఆ జవాబుకు వ్యతిరేకముగా జవాబిచ్చిన సంఘటన సందర్భముగా అసెంబ్లీలో కాస్సేపు కలవరపాటు పరిస్థితి ఏర్పడింది.

గత ఏప్రిల్‌లో సూర్యాపేటలో హరిజన కాలనీకి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయలేదని శ్రీమతి మాసూమా బేగం ఒక ప్రశ్నకు జవాబిచ్చారు. అనుబంధ ప్రశ్నలకు జవాబుగా ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య తాను శంకుస్థాపన చేశానన్నారు.

దానిపై మంత్రిణి శ్రీమతి మాసూమా తప్పుడు సమాచారము ఇచ్చిందంటూ సభ్యులు ఒక్కొక్కరే లేచి ఆక్షేపణ తెలుపడము ప్రారంభించారు. స్పీకర్ శ్రీ కాళేశ్వరరావు జోక్యము తీసుకొని మంత్రిణికి సమాధానము అందజేసిన అధికారులది ఈ లోపమనీ యీ విషయము తుణ్ణంగా పరిశీలింప బడాలనీ అన్నారు. ముఖ్యమంత్రి స్పీకర్ అభిప్రాయంతో ఏకీభవించి తప్పుడు సమాచారము అందజేసిన అధికారులపై చర్యతీసు కుంటానని తెలిపారు.

బంజరు భూముల పంపిణీ ప్రగతి

ప్రభుత్వ దృష్టి నాకర్షిస్తూ ప్రత్యేకముగా తేలిడిన ఒక ప్రతిపాదనకు జవాబిస్తూ ఉప ముఖ్యమంత్రి శ్రీ కె. వి.రంగారెడ్డి 1960మే 1 నుండి 1961 సెప్టెంబర్ 30 వరకు మొత్తము 7.76 లక్షల ఎకరాల బంజరు

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

ఆదివారం డిసెంబరు 10

415.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తిరంజని, 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 "అమరవాణి" జగన్నాథ పండితస్య లహరీ పంచకం ఉదాహరణాత్మక ప్రసంగము (సంస్కృతము) కె. వి. సుబ్రహ్మణ్యం, 7-45 భీమ్‌సేన్ జోషి: తుమ్రీ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ఇండియన్ మార్ష్ ట్యూన్స్, 8-35 సుబ్బ సంగీత్, 8-45 పిల్లలకు పాటలు, 9-00 "బచ్చోంకే లియే," 9-30 శాస్త్రీయ జయంతి: సంగీత కచేరీ (ఢిల్లీనుండి రిలే), 12-30 చిత్రజగత్, 1-00 రంగవల్లి స్త్రీల కార్యక్రమము, 1-45 విరామసంగీతం, 1-50 తె-వా, 2-00 సుగమ్ సంగీత్, 2-10 ఉ-వా, 2-20 బాలవినోదం పిల్లల కార్యక్రమము, 3-00 తరుణ భారతి, 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 "నగరవాణి" దక్షిణాంధ్ర యుగళ నాటిక లలిత సంగీతం, 7-00 తె-వా, 7-15 కన్నడ శ్రోతలకు, 7-30 నాటిక (ఉర్దూ), 8-00 చిత్రసీమ, 8-30 ప్రస్తుత విశేషం, 8-45 భీమ్‌సేన్ జోషి: ఖయాల్, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 మానవస్వాతంత్ర్య దినము ప్రసంగము, 9-45 శాస్త్రీయ ఉత్సవము: సంగీత కచేరీ (ఢిల్లీనుండి రిలే), 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాద్ ఎ వలె, 8-30 నోరి నాగభూషణం: వయొలిన్, వి. ఎస్. లక్ష్మీనారాయణ: మృదంగం, 9-30 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2-10 శాస్త్రీయ సంగీతం, 2-20 హైదరాబాద్ ఎ వలె, 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థులకార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 నోరి నాగభూషణం: వయొలిన్, 8-00 హైదరాబాద్ ఎ వలె, 9-15 రవీంద్రుడు: సంస్కృతి వారసత్వము మాతృక: హజారీ ప్రసాద్ ద్వివేదీ తెనుగు: మహీధర్, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 భక్తిరంజని, 6-55 ప్రసారతరంగిణి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 అమరవాణి, 7-45 త్యాగరాజకృతి సమామ్నాయం విజయమూరి లక్ష్మి, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 పాలబెల్లి చిన్నపిల్లల కార్యక్రమము, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 వెల్లూరి విఠల్‌రావు: వేణువు, 1-00 బడేగులాం అలీఖాన్: తుమ్రీ, 1-30 లలిత సంగీతం: కె. ఆర్. రాజేశ్వరి, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 3-00 తరుణభారతి యువజనుల కార్యక్రమము, 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 కల్పలత, 8-00 షేక్ మదీనాసాహెబ్, 9-00 అం-వా, 9-15 లలిత సంగీతం: కె. ఆర్. రాజేశ్వరి, 9-30 మానవ స్వాతంత్ర్యదినము ప్రసంగము, 9-45 ప్రస్తుత విశేషాలు, 10-00 వెల్లూరి విఠల్‌రావు: వేణువు, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

దివాన్ దేవిడి వద్ద 10-12-61 ఆదివారం ఉ. 10-0 గం.

వేలం

రహత్ మంజిల్ మిగిలిన భాగము నుండి తీయబడిన వస్తువులు. పెద్ద మొత్తములోగల రంగూన్ టేక్‌వుడ్ దూలములు, వాసములు, తలుపులు, కిటికీలు, ఇనుప కమ్ములు, గర్డర్లు పెద్ద బరన్ దూలము సైజు 88'×21"×8" కరుగేటెడ్ జింక్ షీట్లు. టేక్‌వుడ్ బిల్లిస్ పాబాద్ రాళ్ళు ఇతర అనేక రకముల నిర్మాణపు వస్తువులు, ఫర్నిచర్, బ్రాకెట్, డ్యూరీలు, సైకిళ్ళు గృహాలంకరణ, వస్తువులు గలవు.

నేడే తనిఖీ.

జె. మూసా అండ్ సన్స్
ఆక్షనీర్స్

ప్రకటన

కావలెను

భువనగిరి తాలూకా, యాదగిరి గుట్టపైవున్న శ్రీ లక్ష్మీనృసింహస్వామివారి సంస్కృత విద్యాపీఠమున ఈ క్రింది యోగ్యతగల ఒక ఉపాధ్యాయుడు కావలెను.

యోగ్యత:- I. వ్యాకరణ శిరోమణి లేక వ్యాకరణ B. OL.

II. ఉస్మానియా విశ్వవిద్యాలయపు సంస్కృత Entrance పరీక్షకు పాఠము చెప్పవలెను.

వేతనము:- రు. 81-3-130+27/- D. A. మరియు సామాన్య ఉచిత గృహవసతి కల్పించబడును.

అభ్యర్థి నియామకం ఒక సంవత్సరం కొరకు తాత్కాలికముగా జరుగును. తరువాత సామర్థ్యమునుబట్టి ఖాయంచేయబడును.

N. B. అభ్యర్థులు తమ దరఖాస్తులను యోగ్యతా పత్రములతో సహా డిసెంబర్ 25వ తేది 1961 వరకు ఈ క్రింది వారికి పంపవలెను.

తెలంగాణా వారులకు, అనుభవముకలవారికి ప్రాధాన్యత యివ్వబడును.

యింటర్వ్యూకు పిలువబడిన అభ్యర్థులు స్వంత ఖర్చులతో రావలసి యుండును.

(వై బస్వయ్య)
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.
శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం
యాదగిరిగుట్ట తా॥ భువనగిరి.

వెండిబంగారుధరలు

సముచార్ల రాఘవయ్య గారి చంద్రయ్య సిద్దంబర్ బజారు ఫోన్ నెం. 4890.

హైద్రాబాదు, డిసెం 8

బంగారం	122-25
ఆర్నమెంట్	122-25
నవరత్న	96-00
వెండి	210.00
చిల్లర	2-12

గోవా సరిహద్దులో భారతీయ సైన్యం

బొంబాయి, డిసెంబర్ 8

గోవా సరిహద్దులో ఉంచబడిన భారత సాయుధ దళాల నాయకత్వాన్ని మేజర్ జనరల్ కె. పి. కాండెత్ స్వీకరించగలడని తెలుస్తున్నది.

గోవాపరిస్థితి ఉద్రిక్తంగా మారుతున్నందువల్ల అక్కడగల తమ బంధువులగూర్చి కార్వార్ మరియు ఇతర కోస్తా ప్రాంతపు భారతీయులు ఆందోళన చెందుతున్నారు. గోవాలోని ఒక మాంగనీస్ గనిని గోవా జాతీయ పౌరుల రహస్యదళం పేల్చివేసిందని తెలుస్తున్నది.

ఫామిన్‌కోడ్ సవరణకు నిర్ణయం

అసెంబ్లీలో ఉపముఖ్యమంత్రి వివరణ

హైద్రాబాద్, డిసెం 8

ఫామిన్ కోడ్‌ను సవరించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించినట్లు నేడు శాసనసభలో ఉప ముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

ఈ ఫామిన్‌కోడ్ బ్రిటిష్ హయాంలో తయారు చేయబడింది. క్షామపీడిత ప్రాంతాలలో ప్రజలకు తక్షణ సహాయం అందజేయడానికి అనువుగా ఈ కోడ్ లేదు. యీ విషయమై అవసరమయిన సవరణల్ని సూచించేందుకు ప్రభుత్వం వేసిన కమిటీ తననివేదికను అందజేసింది.

ఆ నివేదిక ప్రభుత్వ పరిశీలనలో ఉందనీ వ్యాయశాఖ పరిశీలనకుకూడా ఆ నివేదిక పంపబడుతున్నదనీ ఈ పరిశీలనల అనంతరం ఫామిన్‌కోడ్ సవరణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందనీ ఉపముఖ్యమంత్రి వివరించారు.

సోలిపేటలో గ్రామసహాయకుల శిక్షణ శిబిరము

సూర్యాపేట, డిసెంబర్ 8

సూర్యాపేట సమితికి చెందిన సోలిపేట గ్రామములో నవంబర్ 28, 29వ తేదీల్లో గ్రామసహాయకుల శిక్షణ శిబిరము నిర్వహించబడెను. మొత్తము 50 గ్రామసహాయకులు శిక్షణ పొందినవారు. సోలిపేట గ్రామ వాస్తవ్యులు అభివృద్ధి కర్షకులు అయిన శ్రీ సత్యనారాయణరెడ్డి పారంభోత్సవము చేస్తూ, గ్రామ సహాయకులు శ్రద్ధగా అన్ని విషయములు తెలుసుకొని చిత్తశుద్ధితో అమలు పరచవలయునని, ఉద్బోధించినారు. అనంతరం శ్రీ మల్లారెడ్డి (స్థానిక సర్‌పంచ్) అధ్యక్షతన, శ్రీ ఎ. రామనర్సయ్య (విద్యావిస్తరణాధికారి), శ్రీ హన్మంతరావు (సహకార విస్తరణాధికారి), కె. వి. యల్. నర్సింహారావు (సాంఘిక విద్యాప్రచారకులు) శిక్షణయొక్క ఆశయ ఉద్దేశములపై ప్రసంగించారు. తదనంతరము సమితి అధ్యక్షులైన శ్రీ రేకు రాజేశ్వరావు గ్రామసహాయకులకు అధికారోత్పత్తి ప్రాధాన్యతను విశదీకరించారు.

శిబిర ప్రాంగణములో నూతన వ్యవసాయ పద్ధతులు సూచించు ప్రదర్శనలు ఏర్పాటు చేయబడెను. గ్రామీణ మందుగల మహిళలు పొగరాని పొయ్యి చూచి, తమతమ ఇండ్లలో పొగరాని పొయ్యిలు వేసుకొనుటకు సంసిద్ధులయినారు.

కార్యక్రమానంతరము, శిక్షణ నేర్చుకొనిన నూతన పద్ధతులు, తప్పక ఆచరణలో పెట్టి తోటి గ్రామీణులు, వాటిని అనుసరించుటకై ప్రోత్సాహమివ్వవలయునని విద్యా విస్తరణాధికారి యైన శ్రీ ఎ. రామనర్సయ్య గ్రామ సహాయకులకు ఉద్బోధించిరి.

హోమియోపాథిక్
సంపూర్ణ
రామాయణం
గేవాకలర్‌లో (హిందీ)
12 వ వారం
కృష్ణా
గుల్జార్ హౌజ్, హైద్రాబాద్
ఆటలు: 2-30, 6-00 9-30.
6 వ వారం:
సైదియా- బారంగాబాద్,
తదుపరిమార్పు: సుందర్ -ఖమ్మం
(తెలుగు చిత్రం)
చిత్రా డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

బందరు స్థానానికి ఏడుగురి పోటీ

బందరు, డిసెం 8

బందరు స్థానానికి తాడేపల్లి హయగ్రీవరావు, డాక్టరు పి. యస్. చలపతి, భీమయ్యలలో స్వతంత్ర పార్టీ తరపున ఎన్నికలకమిటీవారు ఎవరినో ఒకరిని అభ్యర్థిగా నిర్ణయిస్తారట. ప్రజాపార్టీ తరపున నిమ్మగడ్డ గురుమూర్తి, జనసంఘం తరపున తుమ్మలపల్లి పదాశివరావు, స్వతంత్రులుగా పెదశింగు లక్ష్మణరావు, డాక్టరు తెన్నేటి బాలకృష్ణారావు, కొల్లిపర వెంకట సూర్యనారాయణమూర్తి గార్లు బందరు స్థానానికి పోటీచేస్తారు, ఇంతమంది పోటీచేస్తూవుంటే కమ్యూనిస్టులు కూడా పార్టీ తరపున అభ్యర్థిని నిలబెట్టి ఎందుకు పోటీ చేయజాలక పోతున్నారని ఒక ప్రశ్న బయలుదేరినది.

మల్లేశ్వరం స్థానానికి చాద్రగడ్డ నాంచారయ్య, అవనిగడ్డ స్థానానికి భోగాది వెంకటేశ్వర్రావు జనసంఘం తరపున పోటీచేస్తారు. (స్వ. వి)

బోనస్ పత్రము

ఇప్పుడే లాభాలతోగల పట్టాను కొనండి!

త్వరలో మూడవ మదింపు

జీవిత బీమా కార్పొరేషను మూడవ మదింపు 1961 డిశంబరు 31 వ తేదీకి జరుగును. పూర్తి బీమా మొత్తమునకు ఆ తేదీన అమలులో వున్న లాభాలతోగల పట్టాలన్నీ ఆ మదింపు నాటి తేలిన లాభములలో భాగమునకు అర్హమగును.
1959 డిశంబరు 31 వ. తేదీకి జరిగిన కార్పొరేషను రెండవ మదింపువల్ల - కార్పొరేషను జారీచేసిన లాభాలతోగల పట్టాలపై యీ దిగువ రేట్ల ప్రకారము బోనసు యిచ్చుటకు సరిపోవునంత మిగులు తేలినది:

పూర్తి జీవిత బీమా : రు. 16.00 సం॥ నకు రు. 1000 ల బీమా మొత్తమునకు
ఎండోమెంటు బీమా : రు. 12.80 సం॥ నకు రు. 1000 ల బీమా మొత్తమునకు

ముఖ్యగమనిక: తక్కువ మొత్తములకు మార్చి పూర్తిచేసిన పట్టాలుగాని లేదా 1961 డిశంబరు 31 వ తేదీన గాని అంతకు ముందుగాని మురిగిపోయిన పట్టాలు బోనసుకు అర్హము కావు.
మీ పట్టాను జాగ్రత్త పెట్టండి. ప్రక్కనగా ప్రీమియములు చెల్లిస్తూ అమలులో వుంచండి. మూడవ మదింపువల్ల తేలే బోనసుకు మీ పట్టా అర్హమయ్యే టట్లు చూడండి.

జ్ఞాపకముంచుకోండి 1961 బోనసు వత్సరం

జీవిత భీమాకు ప్రతిగా మరొకటి లేదు

ASP/LIC/AS 17 161

నగరంలో మంచి నీటి సరఫరా

అభివృద్ధికై మంజీరా పథకం అమలు

హైదరాబాదు, డిసెం 8

పబ్లిక్ వర్క్స్‌శాఖ నిర్వహిస్తున్న భవననిర్మాణము, మంచినీటి సరఫరా పనుల అభివృద్ధిని గురించి దిగువ వివరాలను ప్రభుత్వము ప్రజల సమాచార్థము ప్రకటించింది: పచివాలయ భవననిర్మాణానికి రు. 1 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. కర్బలా మైదానమువద్ద ఒక అప్రోచ్ రోడ్డును నిర్మిస్తున్నారు. ఇది 6 నెలల్లో పూర్తి అవుతుందని భావిస్తున్నారు. భవన నిర్మాణాలకు సంబంధించిన డ్రాయింగులను ప్రభుత్వము ధృవపర్చింది. పూర్తి డ్రాయింగు వివరాలను తయారుచేస్తున్నారు. వర్తమాన ఆర్థిక సంవత్సరములో యీ భవనాల నిర్మాణానికి రు. 70 లక్షలు ఖర్చు అవుతాయని అంచనా.

నగరములో మంచినీటి సరఫరాల అభివృద్ధికయి భారత ప్రభుత్వము రు. 54 లక్షలు అప్పుగా మంజూరు చేసింది. ఫిల్టర్ బెడ్స్ అభివృద్ధికయి రు. 45 లక్షలు ఖర్చు చేశారు. మిగిలిన మొత్తాన్ని వచ్చే సంవత్సరము వినియోగిస్తారు. అసఫ్‌నగర్ లోవున్న ఫిల్టర్ బెడ్సును అభివృద్ధిచేసి అదనముగా 3 ఫిల్టరుబెడ్సు వేలకొల్పారు. దీని ఫలితముగా 21 మిలియను గ్యాలనుల నీరు సరఫరా అవుతుంది. అస్మాన్‌ఘర్ రిజర్వాయర్ నిర్మించిన ఫలితముగా మలక్‌పేట శాలనీలో మంచినీటి సరఫరా యిబ్బంది తొలిగింది. రెడ్‌హిల్స్ రిజర్వాయర్ నీరును సనత్‌నగర్ శాలనీకి సరఫరా చేస్తున్నారు.

మంజీరా నీటి సరఫరా పథక అమలుకు మొత్తము రు. 40 కోట్లు ఖర్చు కాగలదని అంచనా వేశారు. యీ పథకము అమలువల్ల రోజుకు 20 మిలియను గ్యాలనుల నీరు సరఫరా కాగలదు. నిర్మాణాన్ని చేపట్టారు. యిప్పటికి రు. 75 లక్షల వ్యయము జరిగింది. 1962 మార్చి ఆఖరు వరకు అదనముగా రు. 80 లక్షలు ఖర్చుకాగలదని అంచనా. యీ పథకాన్నమసరించి 1963 అక్టోబరు నెల నుండి మంచినీరు సరఫరా కాగలదని భావిస్తున్నారు. భారీ విద్యుత్పరికరాలు, సింథెటిక్ డ్రగ్స్, హైదరాబాదు, పటంచర్వులమధ్య నెలకొల్పే యితర పరిశ్రమలకు యీ పథకము సహాయకారికాగలదు. యీ పథకము అమలువల్ల జంటనగరాలకు యితోధికముగా మంచినీరు లభిస్తుంది.

కొనుగోళ్ళ సంస్థలకు పంచ సూత్రాలు

డాక్టరు గోపాలరెడ్డి హితవు

న్యూఢిల్లీ, డిసెం 8

భారత ప్రభుత్వ కేంద్ర కొనుగోళ్ళ సంస్థ దేశీయ సరుకుల కొనుగోలు, ఉత్తమ వాణ్యము, అవసర మొత్తము, తరుణములో సరఫరా, సరసమైన ధరలుఅన్న పంచ సూత్రాలను పాటించాలని కేంద్ర నిర్మాణాలు, గృహాలు, సరఫరాశాఖమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి సన్లైలు, డిస్పోజల్సు డైరెక్టరు జనరలు కార్యాలయం వారు ఏర్పాటుచేసిన వాలుగు రోజుల గోష్ఠిని ప్రారంభిస్తూ ఉద్ఘాటించారు.

దేశములోని కొనుగోళ్ళ సంస్థలన్నింటిలోకి పెద్దవయిన కేంద్ర కొనుగోళ్ళ సంస్థలన్నింటిలోకి పెద్దవయిన కేంద్ర కొనుగోళ్ళ సంస్థ కొనుగోళ్ళు 1955-56 లో రు. 12 కోట్లు కాగా 1960-61 లో రు. 222 కోట్లు వున్నదనీ, "స్వదేశీ వస్తువులనే కొనండి" అన్న సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టి భారతీయ పరిశ్రమలకు ప్రోత్సాహము కలిగించాలని శ్రీ గోపాలరెడ్డి అన్నారు.

మన దేశములో తయారయిన సరుకులను చూచి మనము గర్వపడాలనీ, స్వదేశీ ఉత్పత్తుల సిద్ధాంతాన్ని విస్తరింపచేయడానికి అందరూ సహకరించాలనీ, కొనుగోళ్ళ పద్ధతులను ప్రశంసనీయముగా అమలు జరిపి, సప్లయ్ దార్లతో సంబంధాలు పెట్టుకోవాలనీ, ఈ సంస్థ జాతీయార్థిక వ్యవస్థలో ప్రముఖ పాత్ర వహించనున్నందున, ఈ సంస్థ ప్రభుత్వ రంగ సంస్థలకు నాయకత్వము వహించాలని కూడా ఆయన అన్నారు ఈ కార్యకలాపాల నిర్వహణకు సమర్థమైన సిబ్బంది అవసరమనీ ఈ విషయాన్ని గురించి అనుభవజ్ఞులయిన కొనుగోలు ఉద్యోగుల నియామకానికి రెండు కేంద్ర సర్వీసులు ఏర్పాటుచేయబడ్డాయనీ, ఉద్యోగ నియామక నిబంధనలు రూపొందించబడినవని కూడా శ్రీ గోపాలరెడ్డి అన్నారు. ముఖ్యంగా ఇంజినీర్ల నుంచే ఉద్యోగాలకు నియమిస్తారని, యూనియను పబ్లిక్ సర్వీస్ కమిషను ద్వారా రిక్రూటు అయిన జూనియర్ ఇంజినీరింగ్ పట్టభద్రులకు సక్రమశిక్షణ యివ్వవలసి వున్నదని కూడా ఆయన చెప్పారు.

తృతీయ ప్రణాళికా కాలములో కొనుగోళ్ళు సాలినా రు. 850 కోట్ల వరకూ పెరుగనున్నందున ఈ సంస్థ అందుకు తగినట్లుగా వ్యవహరించగలదన్నారు.

నగరంలోని ఫ్రీ వెర్స్

రచయితల సమావేశము ఆదివారం సాయంత్రం 6 గంటలకు (10-12-61) శ్రీ అరిపిరాల విశ్వంగారి యింట్లో (శివనిలయం నారాయణ గూడాలో) జరుగును

అపూర్వ ఆరోగ్యానికి ఆనందమైన చమత్కారము
స్వస్తిక్ మెడిసినల్ కేస్టరాయిలు
స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్ బొంబాయి

ఉచితముగా పరీక్షించుటకు
మీ రేడియోలను
తీసుకొనిరండి
జలీల్ & కంపెని
(చౌక ధరల దుకాణం)
రేడియోలు & గడియారముల
డీలర్లు:
అబిడ్‌రోడ్, హైద్రాబాద్

నగరవార్తలు

నిజాం కాలేజి తెనుగు సారస్వత సమితి

నిజాం కళాశాల తెనుగు సారస్వత సమితి నిర్వహించుచున్న సాహిత్యోపన్యాసముల సందర్భమున యీ నెల 2న శ్రీ దాశరథి కృష్ణమాచార్యులు తెనుగు సాహిత్యము మీద ఉర్దూ సాహిత్య ప్రభావాలు గాలిబ్ గీతాల మీద ఉపన్యసించారు. అధ్యక్షులు శ్రీ వి. వి. రంగారావు ఆహ్వానోపన్యాసములో "ఉర్దూ సాహిత్యములో నిష్ణాతమైయున్న విజ్ఞాన సంపదను తెనుగులో అనువదించిన శ్రీ దాశరథి గారికి ఆంధ్ర శకము ఋణపడియున్నది" అన్నారు. శ్రీ దాశరథి గారు మాట్లాడుతూ ఒక్క ఉర్దూ అనే సాహిత్యాన్నేకాక వీలైనన్ని ఎక్కువ ఇతర సాహిత్యాల సారాన్ని మనం అనువదించి అనందించాల్సిన అవసరం ఉందనీ, ఏ సాహిత్యపు ప్రయోజనమైనా, విశ్వమానవ సౌభ్రాతృత్వాన్ని, విశ్వమానవ కల్యాణాన్ని కలిగించేదిలా ఉండాలని చెప్పారు. గాలిబ్‌ను గురించి మాట్లాడుతూ, ఆయన కుల, మత, భాషా ద్వేషాతీతుడనీ, ఆకాలములో ఆయనను హిందువులు, మహమ్మదీయులు సమానముగా గౌరవించేవారనీ చెప్పి తమ స్వీయానువాదమైన గాలిబ్ గీతాలు నుండి చదివి వినిపించారు.

కార్యదర్శి వి. యాదగిరి వందన సమర్పణతో సభ ముగిసింది.

3 వ వారము
కె. ఎస్. ఫిల్మ్స్:
ఝుమ్రూ
శా॥ మధుబాల, కిషోర్‌కుమార్, చంచల్.
దర్శకత్వం: శంకర్ ముఖర్జీ
సంగీతం: కిషోర్ కుమార్
ప్రభాత్- హైద్రాబాద్
ఆటలు: 3-15, 6-30, 9-30.
—విజయ విడుదల.

6 వ సంయుక్త వారము!
శా: జగ్గయ్య, గుమ్మడి, శాంతారావు, రమణారెడ్డి, చలం, పద్మనాభం, హార్‌నాథ్, రామకృష్ణ, జమున, సూర్యకాంతం, సూర్యకళ, రాజశ్రీ, పద్మిని ప్రియదర్శిని, పార్వతి, కృష్ణవేణి.
సంగీతం:- వేణు
సాగర్- హైద్రాబాద్
చిత్రా- సికింద్రాబాద్
నేడు 8 ఆటలు: 2-30, 6-00, 9-30.
శ్రీనివాస్ - వరంగల్

హైదరాబాద్ మూవీస్ వారి
పెళ్లికానిపిల్లలు
దర్శకత్వం: సి. యస్. రావు
—రామకృష్ణా పిక్చర్స్ విడుదల.

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీసు

నెం. 47/12/1961/
కాటర్/ఎస్సి/89.

సెట్టు ఒక్కంటికి రు. 2 చొప్పున వ్యక్తిగతముగాకాని లేక పోస్టు ద్వారాకాని చెల్లించి డివిజనల్ సూపరింటెండెంట్ (కాటరింగ్) సికింద్రాబాద్ కార్యాలయము నుండి పొందే నిర్ణీత టెండరు ఫారములపై ఉన్నిగడ్డలు అలుగడ్డలు (గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ డైనింగ్ కార్ సర్వీసు కొరకు సికింద్రాబాద్ వద్ద సరఫరా చేయుటకు (కాంట్రాక్టు విలువ దాదాపు రు. 8 వేలు) మరియు కాజీపేట కాటరింగ్ యూనిట్‌కు (కాంట్రాక్టు విలువ దాదాపు రు. 4 వేలు) సరఫరా చేయుటకు టెండర్లు కోరబడుచున్నది. ఈ రెంటికి టెండర్లు వేరువేరుగా పెట్టుకోవాలి. కాంట్రాక్టు కాలము 1-1-1962 నుండి మూడు మాసములు.

టెండర్లు సీల్డు కవర్‌లో వ్యాపిల్స్‌తోపాటు అందచేయాలి. టెండర్లు 1961 డిసెంబర్ 22వ తేదీ పగలు 3 గంటల వరకు స్వీకరించబడి అదే రోజు పగలు 3-15 నిమిషాలకు విప్పబడగలవు.

సెంట్రల్ రైల్వే

నోటీసు

భారత రైల్వేలచట్టం సెక్షన్‌లు 55,56ను అనుసరించి 31 డిసెంబర్ 1961 ఆదివారం ఉదయం 10 గంటలకు సికింద్రాబాదు గూడ్స్ ఆఫీసువద్ద భారతాధ్యక్షుని పక్షమున క్లెయిము చేయబడని ఎవరికి సంబంధములేని సామగ్రి బహిరంగ వేలం వేయబడుతుంది. సామాను వివరములలిస్టు సికింద్రాబాద్ అన్‌కనెక్టెడ్ గూడ్స్ ఆఫీసు నోటీసు బోర్డుపై ఉంచబడినది. హరాజీకు ఉంచబడే ఈ సామగ్రి సరియగు వర్ణన నాణ్యము సంఖ్యనుగూర్చి రైల్వే శాఖ వారు ఎట్టిబాధ్యత వహించరు. ఏవైనా వస్తువులను ఈ హరాజీ నుండి వాపస్ తీసుకొనే హక్కు వారికి ఉంటుంది. డిసెంబర్ 30వ తేదీ శనివార. ఈ వస్తువులను ఉదయం 11నుండి ఒంటిగంట మరియు మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు పరిశీలించ వచ్చును.

8 వ సంయుక్త వారం!

రాజశ్రీ వారి
శభాష్ రాజా
దర్శకుడు రామకృష్ణ

తా: వాగేశ్వరరావు, కాంతారావు, రేలంగి, రాజసులోచన, దేవిక.

అశోక్ అలంకార్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 3-00, 6-15, 9-30
మార్కండేయ రమేష్
వరంగల్ నిజామాబాద్
శశిమహల్ - రాయచూర్
శ్రీ రాజరాజేశ్వరీ పిక్చర్స్‌విడుదల.

అబిడ్స్‌లో ఇరువుర్ని పొడిచి పరారీ కాదలచిన సిక్కు

వెంటబడి పోలీసులు అరెస్టు చేసిన సంఘటన

హైదరాబాద్, డిసెం 8

గతరాత్రి అబిడ్స్‌లో ఇరువుర్ని కత్తితో పొడిచి సైకిల్ రిక్షాలోపరారీ అవుతున్న ఖాన్‌సింగ్ అను ఒక సిక్కు యువకుని (23 సంవత్సరాలు) సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషనుకు చెందిన అహ్మద్ హుస్సేన్, ఇమాముద్దీన్ అను కానిస్టేబిల్స్ ధైర్యంగా వెంటాడి పట్టుకున్నారు.

ఆ సిక్కు యువకుడు బాగా తప్పతాగి అబిడ్స్‌లో యిద్దరితో కయ్యానికి కాలుదువ్వాడట. ఆ కయ్యంలో సిక్కు యువకుడు కత్తితీసి వారిని పొడిచాడు. వెంటనే సైకిల్ రిక్షాలోకి దూకి పారిపోదలిచాడు. గస్తీ తిరుగుతున్న యిద్దరు సుల్తాన్ బజార్ పోలీసులు వెంటనే అక్కడగల ఆర్.టి.సి. బస్సు ఎక్కి ఆ సైకిల్ రిక్షాను వెంబడించారు. లాలీబాగ్ దాటిన పిమ్మట కానిస్టేబిల్స్ బస్సు దిగి రిక్షాను అడ్డి ఆ సిక్కును అరెస్టు చేశారు.

తెరెఖోల్ నీటికయ్యలో మందు పాతర్లు

పోర్చుగీసు సేనలు నాటినవట

బెల్గాం, డిసెం 8

గోవా ఉత్తర సరిహద్దులో ఉన్న తెరెఖోల్ నీటికయ్యలో పోర్చుగీసు సైనికదళాలు మందు పాతర్లు నాటినట్లు యిక్కడికి వర్తమానము చేరుతున్నది.

ఈ తెరెఖోల్ నీటికయ్య సమీపానగల తెరెఖోల్ గ్రామం నుండి ప్రజల్ని సేనల వసతి నిమిత్తం బలవంతాన ఖాళీ చేయిస్తున్నారట. ఇక్కడి సమీపపు కాజొలిం విమానాశ్రయంలో రెండు చిన్న తరహా విమానాలు దిగాయి కూడా. సరిహద్దులలో 3 మైళ్ళలోపున కొత్తగా గస్తీ కేంద్రాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. సైనిక శకటాలు కూడా విహరిస్తున్నాయి.

భారతీయ గ్రామం మనేరికి ఎదురుగాగల ఇబ్రాహింపూర్ అనుగ్రామములో తెల్ల సైనికుల్ని నిలిపారు.

నిన్న రెండు భారతీయ విమానాలు పోర్చుగీసు గోవా వాయుపరిధిని ఉల్లంఘించినట్లు నేడొక పత్రికటనను పోర్చుగీసు విదేశాంగ శాఖ విడుదల చేసింది. ఒక పోర్చుగీస్‌మీద భారత విమానము ఒకటి చాల క్రిందుగా ఎగిరినట్లు కూడా తెలుపబడింది.

భారత శాస్త్రవేత్తకు అమెరికన్ సైన్సు అకాడమీ ఫెలోషిప్

న్యూయార్క్, డిసెం 8

అహమదాబాద్‌లోని శారాభాయ్ కెమికల్ రిసెర్చి ఇన్‌స్టిట్యూటుకి చెందిన డాక్టర్ వెంకటామన్ శ్రీనివాసన్‌కి న్యూయార్క్ సైన్సు అకాడమీ ఒక ఫెలోషిప్ మంజూరుచేసింది. ఈ అకాడమీ ఈ ఫెలోషిప్‌లు మంజూరు చేసిన 180 మందిలో ఈయన ఒకరు. ఈ 180 మందిలో 29 మంది 14 దేశాలకు చెందిన విదేశీయులు. డాక్టర్ శ్రీనివాసన్ బయోకెమిస్ట్రీ కెమికల్ రిసెర్చిలో పిహెచ్.డి. పట్టభద్రుడు. న్యూయార్క్ సైన్సు అకాడమీ జీవితాంతం గౌరవ సభ్యత్వానికి అయిదుగురు శాస్త్రవేత్తల్ని ఎంచుకొన్నది.

నిజామాబాద్ నాయీ బ్రాహ్మణ సభ

(మా విలేఖరి)

నిజామాబాద్, డిసెం 8

నిజామాబాదు నాయీ బ్రాహ్మణ సభ యీనెల 5 వ తేదీ సజన్ సంఘములో మధ్యాహ్నము ఆంధ్రప్రదేశ్ సంఘాధ్యక్షులు శ్రీ జానకిరాం అధ్యక్షతన జరిగింది. సజన్ సంఘము శ్రీ ఈశ్వర్ దాస్, గంగపుత్రి సంఘ నాయకులు శ్రీ బాలయ్య హైదరాబాదు నాయీ బ్రాహ్మణ సంఘ కార్యదర్శి శ్రీ నర్సిములు సభలో ప్రసంగించారు.

ఆంధ్రప్రదేశ్ సంఘ కార్యదర్శి శ్రీ రామయ్య మన దేశము స్వాతంత్ర్యము లభించిన పిదప వెట్టిచాకిరిలు పోయినాయని. కుల, మత ముల యొక్క భావభేదములు దిన దినము తగ్గుచున్నాయని, యితర కులాలతో పోల్చిన మన కులము చాలా వెనుకబడియున్నదని చెప్పారు. ప్రతి మానవుని గౌరవము కాపాడుయనన్న విద్య ముఖ్యమనీ మన బిడ్డల భవిష్యత్తు మన చేతుల్లో యున్నదని ఆయన ప్రసంగములో పేర్కొన్నారు. సదాశివ్‌నగర్‌లో జరిగిన సంఘటన గురించి ఆయన ప్రస్తావించి ఈ గ్రామ సజ్జన్ స్పెక్టర్ మన జాతివాని పిలించితే కొంచెము ఆలస్యము చేయుటచే కావమోదాడనీ, అట్టి విషయం ప్రభుత్వమునకు తెలిపిన ఏచర్య ఇంతమటుకు గైకొనలేదని చెప్పారు. ప్రతికులమునకు సంఘము ముఖ్యమనీ, సంఘముచే నియమించిన కార్యక్రమమును నడుచుకొనుట ప్రతి సభ్యుని కర్తవ్యమని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణసంఘాధ్యక్షులు శ్రీ జానకిరాం సంఘము చేయు సేవ గురించి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో రేడియో స్టేషన్లు

న్యూఢిల్లీ, డిసెం 8

తృతీయ ప్రణాళికా కాలములో ఆంధ్రప్రదేశ్‌లో పూర్తిహంగులు గల కొత్త రేడియో స్టేషన్లు నెలకొల్పడం లేదు. అయితే కొత్తగా రెండు మీడియం వేవ్ ట్రాన్స్‌మిటర్లు నెలకొల్పుతారు. ప్రస్తుతం ఉన్న ఒక ట్రాన్స్‌మిటర్ ప్రసారశక్తిని పెంపొందిస్తారు. ప్రస్తుతంవున్న రేడియోకేంద్రాల ప్రసారాలను హెచ్చుదూరం వినవలెందుకుగాని రెండురిలే ట్రాన్సుమిటర్లుఒకటివిశాఖపట్టణంలోనూ రెండవది కడపలోనూఏర్పాటుచేస్తారు. హైదరాబాదులోని ప్రస్తుతపుమీడియం వేవు ట్రాన్స్‌మిటరు ప్రసారశక్తి పెంపొందిస్తారు. తక్కువ శక్తిగల రెండుమీడియం వేవు ట్రాన్స్‌మిటర్లను హైదరాబాదులోనూ, విజయవాడలోనూ, నగర శ్రోతలకు లలిత సంగీతం ప్రసారానికై నెలకొల్పడం జరుగుతుంది. కేంద్ర సమాచార, రేడియో మంత్రి డాక్టరు బి.వి. కేస్కర్ లోక్‌సభలో శ్రీ మధుసూదనరావుప్రశ్నకు ఇచ్చిన సమాధానంలో ఈ సమాచారాన్ని తెలియజేశారు.

"ఆంధ్రప్రదేశ్" డాక్యుమెంటరీ చిత్రనిర్మాణం

ఆంధ్రప్రదేశ్-అనే పేరుతో ఒక డాక్యుమెంటరీ చిత్రం నిర్మించబడుతోంది. 1962-63 సంవత్సరారంభంలో యీ చిత్ర నిర్మాణంపూర్తిఅవుతుందని మరోప్రశ్నకు సమాధానముగా తెలుపబడింది.

ఓరుగల్లు ప్రాచీన వైభవానికి చాటే పురాతన స్మారక చిహ్నాల దృశ్యాలు యిందులో వున్నాయని కూడా ఆయన తన సమాధానములో చెప్పారు.

అక్రమంగా ప్రొమోషైన విద్యార్థులు

అసెంబ్లీలో ప్రస్తావన

హైదరాబాద్, డిసెంబర్ 8

ప్రొమోషన్ నిబంధనలకు విరుద్ధముగా ఈయేడాది నల్గొండ జిల్లాలోని చాలామంది హైస్కూలువిద్యార్థులు ఎగువ క్లాసులకు ప్రొమోట్ చేయబడ్డారనీ వారి సంఖ్య ఎంతో ప్రస్తుతం సమాచారం అందుబాటులో లేదనీ నేడు అసెంబ్లీలో ఒక ప్రత్యేక ప్రతిపాదన సందర్భంగా విద్యామంత్రి (శ్రీ) ఎస్. బి. పి. పట్టాభిరామారావు తెలిపారు.

దాదాపు 850 మంది విద్యార్థుల్ని డిమోట్ చేయాలని వివిధ హెడ్మాస్టర్లకు విద్యాశాఖ డైరెక్టర్ ఉత్తర్వు లిచ్చినందువల్ల విద్యార్థులకు చాలా ఇబ్బందిపర్చుతున్నదని ఒక కమ్యూనిస్టు సభ్యుడు తెచ్చిన ప్రతిపాదనమీద విద్యామంత్రి జవాబిస్తూ ప్రొమోషన్ నిబంధనలు 1959-60 లో నిర్ణయింపబడ్డాయనీ విద్యాస్థాయి పడిపోతున్నదన్న దృష్టితో యీనిబంధనలుతయారయ్యాయనీ ఆనిబంధనల్ని సడలించే ఉద్దేశం ప్రభుత్వానికి లేదనీ కాని ఈయేడాది అక్రమంగా ప్రొమోట్ అయినవారి విషయంలో కొంత సడలింపు దృక్పథం చూపగలమనీ తెలిపారు.

6 నెలలు ఎగువ తరగతుల్లోచదివిన తర్వాత విద్యార్థుల్ని డిమోట్‌చేయాలని ఉత్తర్వులివ్వబడ్డట్లు ప్రభుత్వ దృష్టికి తేబడింది.

నేతాజీ రచనలు, ప్రసంగాలప్రచురణ

న్యూఢిల్లీ, డిసెం 8

నేతాజి సుభాష్‌చంద్రబోస్ రచనలు ప్రసంగాల ప్రచురణ నిమిత్తమై ఇంతకుముందు విదేశాలనుంచి సేకరించినవిశాఖ ఇప్పుడు మరికొన్నిప్రసంగాల (1938-1939 సంవత్సరాలకు సంబంధించినవి) వాఙ్మయప్రతిలో చేర్చారు. ఈ ప్రతిని ప్రచురణకు సిద్ధ పరుస్తున్నారు.

నేతాజి జీవిత చరిత్రతో కూడిన ఉపోద్ఘాతం సంకల్పనకర్త యీసంవత్సరాంతము లోగా అందజేయ గలరని ఆశిస్తున్నారు.ఈవిషయాలు డాక్టర్ బి.వి.కేస్కర్ లోకసభలో తెలియచేశారు.

గూడూరు ఫిర్కా విముక్తజాతుల మహాసభ

కర్నూలు, డిసెం 8

కర్నూలు జిల్లా గూడూరు ఫిర్కా విముక్తజాతుల మహాసభ ఈ నెల 2వ తేదీ సాయంత్రము శ్రీ ఎం. చిన్నయ్య అధ్యక్షతన గూడూరులో (వాల్మీకి ఆశ్రమము దగ్గర) జరిగినది.

గూడూరు ఫిర్కాలోని విముక్తజాతులకు, యిండ్ల స్థలాలు యిప్పించి, గృహనిర్మాణములకు ఆర్థిక సహాయం చేయవలయునని, గూడూరులో ఈ వర్గములకు ఒక శాలనీ కట్టించవలయునని ప్రభుత్వమును అభ్యర్థిస్తూ సభలో తీర్మానం చేయబడినది.

ఫిర్కా విముక్త జాతుల సంఘమును రిజిష్టరుచేసి ఈ వర్గముల అభివృద్ధికి కృషిచేయుటకు యీక్రింది వారితో ఒక కార్యనిర్వాహకవర్గము నియమించబడినది. శ్రీ ఎం.చిన్నయ్య (అధ్యక్షులు), శ్రీతిమ్మన్న (ఉపాధ్యక్షులు), శ్రీ గంగిరెడ్డిగారి గంగన్న కార్యదర్శి రేవుల నాగప్ప కోశాధికారి. ఆంధ్రప్రదేశ్ వాల్మీకి సంఘ అధ్యక్షులు శ్రీ యం. శేషన్న. అర్గ సైజర్ వై. వి. సుబ్బయ్య నాయుడు ఫిర్కా వెనుకబడిన వర్గముల సంఘ కార్యదర్శి శ్రీ బి. రామానాయుడు సభలో పాల్గొన్నారు.

ఆర్థికశాఖక్రింద రాష్ట్ర ప్రభుత్వం చేసినఖర్చులు

శాసనసభలో మంత్రి వివరణ

హైదరాబాద్, డిసెం 8

ఆర్థికశాఖకొరకు రాష్ట్ర ప్రభుత్వం 1958 - 59 సంవత్సరములో రూ. 1,42,079 లు, 1959 - 60 లో రూ. 1,46,165 లు, 1960 - 61 లో రూ. 2,48,055 లు వెచ్చించిందని కేంద్ర ప్రభుత్వం 1960 - 61 లో ఈ శాఖ ఖర్చుల క్రింద రూ. 1,06,818లు మంజూరు చేసిందని నేడు ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ స్వర్ణవేమయ్య అడిగిన ప్రశ్నకు రాష్ట్ర విద్యామంత్రి యిచ్చిన సమాధానంలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికశాఖని మిత్తం 1958 - 59, 1959 - 60, 1960 - 61 సంవత్సరాలలో వరుసగా రూ. 1,42,079 లు, రూ. 1,46,165 లు రూ. 2,42,787 లు ఖర్చు చేసిందని ఆయన వివరిస్తూ చారిత్రకావశేషాల సర్వేకార్యక్రమం పూర్తిఅయినమీదట యీశాఖ నిబంధికి అవసరమయ్యేవస్తువుల విషయం తేలగలదన్నారు. సర్వేకార్యక్రమం అమలు జరుపుటకై ఈ సంవత్సరంలో పురాతత్వ శాఖకు అవసరమయ్యే అదనపునిబ్బంది సమకూర్చబడిందని విద్యామంత్రి తెలిపారు.

ఈ శాఖ 1958 జనవరి 1 వ తేదీ నుంచి గత ఫిబ్రవరి 8 వ తేదీ వరకు జరిపిన పరిశోధన కృషి వివరాలను పేర్కొని ఈ కృషిద్వారా కనుగొనబడ్డ చారిత్రకావశేషాలు కొత్తగా నిర్మించబడ్డ "బలేశ్వరం దేవాలయం" లో భద్రపరచబడ్డాయని ఆయన వెల్లడించారు.

శ్రీ పి. రాజగోపాల్ నాయుడు అడిగిన మరో ప్రశ్నకు విద్యా మంత్రి శ్రీ పట్టాభిరామారావుయిచ్చిన జవాబులో అమెరికన్ సాంకేతిక నిపుణుల సహకారంతో సాంకేతిక విద్యను బోధించేకార్యక్రమం బంటనగరాలలో అమలు జరుపుటకై మహబూబ్ కాలేజి హైస్కూలు(సికింద్రాబాదు)ను ఎంపిక చేయటం జరిగిందని చెప్పారు.

ఈ సందర్భంలో కేంద్రప్రభుత్వము రాష్ట్రమునకు గ్రాంటు రూపంలో ధనాన్ని మంజూరుచేయలేదని ఆయన చెప్పి కేంద్ర ప్రభుత్వం యీ కార్యక్రమం అమలుకు కావలసిన సాధన సామగ్రిని పుస్తకాలను ఉచితంగా ఆ పాఠశాలకే సరఫరా చేస్తుందని సాంకేతిక విద్యాబోధన కనుగుణంగా ఆ విద్యా సంస్థను పటిష్ఠంచేయుటకై టి.సి.యం. సలహాబోర్డును కేంద్రప్రభుత్వం పంపిందని వివరించారు. రాష్ట్రంలో సమర్థవంతంగా అధికార వికేంద్రీకరణ విధానము అమలుజరుపుటకుఅవసరమయ్యే సూచనలివ్వగలసంఘాన్ని యేర్పాటు చేసే ప్రతిపాదన ప్రభుత్వ దృష్టిలో లేదని శ్రీశాలిరెడ్డి ప్రశ్నకు ప్రణాళికలమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి జవాబు చెప్పారు.

డిప్యూమ్యూన్- పవర్ ఆఫీసర్ ఉద్యోగవిధులనుఅధికారాలను ఆయన వివరించి రాష్ట్రంలో అమలు జరిపే ప్రణాళికా కార్యక్రమాలను చూచే మ్యూన్-పవర్ ఆఫీసర్‌కు యీయన సాయపడ కారన్నారు. ఈ ఉద్యోగికి యెలాంటి అర్హతలు నిర్దేశించబడలేదని దీనికి ప్రోగ్రెస్ అధికారి ప్రమోట్‌చేయటం జరుగుతుందని శ్రీ వేమయ్య అడిగిన ప్రశ్నకు యిచ్చిన జవాబులో ప్రణాళికల మంత్రి చెప్పారు.

సాధూజీ నిరాహార దీక్షకు రుద్రూరు మహిళల సానుభూతి

నిజామాబాదు, డిసెం 8

నిజామాబాదు జిల్లా రుద్రూరు గ్రామములో యీ నెల 5 న ప్రసూతి కేంద్రము ఆవరణలోజరిగిన మహిళా సంఘము సమావేశమునకు శ్రీమతి నాగులపల్లి భారతి (లోధన్ పంచాయతీ సమితి మెంబరు) అధ్యక్షతన జరిగినది.

సమావేశములో శ్రీ యం. సూర్యారావు (సర్వోదయ కార్యకర్త) మాట్లాడుతూ శ్రీ సాధు సుబ్రహ్మణ్యము గత నెల 22 నుండి తెలంగాణాలోకూడా మద్యనిషేధం పెట్టవలయునని నిరాహారదీక్ష ప్రారంభించినారని వారి కార్యదీక్ష సఫలీకృతమయ్యేవరకు అందరూ కృషి చేయవలయునని ఉద్బోధించారు. ప్రభుత్వము ఎన్ని అభివృద్ధి ప్రణాళికలు వేసినప్పటికీ లాభములేదని, పీడ ప్రజల కష్టార్జితము దక్కాలంటే తెలంగాణాలో వెంటనే మద్యనిషేధము పెట్టాలని అందుకు తెలంగాణా శాసన సభ్యులు వెంటనే ముందుకు వచ్చి కృషి చేయవలయునని ఆయన అన్నారు.

తరువాత శ్రీ సాధుసుబ్రహ్మణ్యం నిరాహార దీక్షకు సానుభూతి తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఏ మాత్రమూ నిర్లక్ష్యము చేయక తెలంగాణాలో కూడా మద్యనిషేధము అమలు జరపవలెనని అందుకు ప్రాంతీయ కమిటీ శ్రద్ధ వహించాలని ఏకగ్రీవముగా తీర్మానము చేయబడినది.

శ్రీమతి నాగులపల్లి భారతి వందన సమర్పణతో సభ ముగిసినది. సభకు మూడువందలమంది స్త్రీలువిచ్చేసిరి.

5 లక్షల ఖర్చుతో మహబూబ్ నగర్ నీటిసరఫరా స్కీం

(మా విలేఖరి)

మహబూబ్‌నగర్, డిసెం 8

మహబూబునగరంలో ప్రస్తుతముఉన్న నీటి సరఫరా పథకాన్ని రు. 5,27,700 ల ఖర్చుతో అభివృద్ధిపరచే పథకాన్ని రాష్ట్రప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలుస్తున్నది.

ఆత్మహత్య

మూసాపేట గ్రామంలో జారము రోజుల క్రితం శెట్టి మల్లప్ప అను గ్రామ పోలీసు పటేలు తమ ఇంటిలో పురిపోసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. అన్నాసాగరం పోలీసు అమీను దర్యాప్తు చేస్తున్నారు.

... ...

మూసాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉచితముగా ఒక గదిని శ్రీ సుధాకరురెడ్డి (సర్పంచ్) కట్టించుటకు వాగ్దానము చేశారు. ఈ గది నిర్మాణానికి త్వరలోనే పనిప్రారంభం కాగలదనితెలుస్తున్నది.

... ...

నాగరు కర్నూలు తాలూకా అనేక గ్రామాలలో కనీసం కొంతైనా పాఠశాలలు శ్రీ మహేందర్ నాథ్ (ఎం. ఎల్. ఏ) ఆధ్వర్యమున నడుపబడుచున్నట్లు తెలుస్తున్నది.

గోవా అధికారుల 'బకాసుర విధానం'

బెల్గాం, డిసెం 8

పోర్చుగీసు రిజర్వు సేనలో చేరడానికి స్వచ్ఛందంగా ఎవ్వరూ ముందుకు రావడం లేదు. ఇందువల్ల గోవాలోని అధికారులు ప్రతి కుటుంబం నుండి ఒకవయోజనుడు సైన్యంలోకి పంపబడాలని ఒక ఉత్తర్వును జారీచేశారు. గోవా అధికారులు, తమసేనలు, తమ పోలీసుల విశ్వాస పాత్రతనే శంకిస్తున్నందున ప్రధానులైన తెల్లవారందరికి భద్రతనిమిత్తం ప్రత్యేక ఏర్పాట్లు చేసుకుంటున్నారుకూడా. గోవా గనులలో పనిస్తం భించి పోయే ప్రమాదమున్నట్లు కూడా అధికారులుఆతురపడుతున్నారు.

నేడే చూడండి!

డబ్ల్యు. ఎస్. ఫిల్మ్స్:

ఫ్లాట్ నెం. 9

తా: అశోక్‌కుమార్, సయీదాఖాన్ దినేష్‌కుమార్ (నూతన నటుడు), తివారి, జగ్‌దీష్‌సేథ్, హెలెన్, ధుమల్.

దర్శకత్వం: రమేష్ శర్మ
సంగీతం: ఉషాఖన్నా

జమ్‌ఖుద్ మహల్
(ఎయిర్‌కండిషన్డ్) హైదరాబాద్.
నేడు, రేపు 4 ఆటలు:
12-30, 3-30, 6-30, 9-30

—ఫిల్మ్సు & ఫిల్మ్సు డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

రాక పోకలు

ఆహార, కార్మిక, అటవీ శాఖల మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి డిసెంబరు 10 వ తేదీన మధ్యాహ్నము 2-30 గంటలకు బయలుదేరి సూర్యాపేటవెళ్ళి అదేరోజురాత్రి 10 గంటలకు నగరానికి వస్తారు. తిరిగి డిసెంబర్ 24 వ తేదీన ఉదయం 10 గంటలకు బయలుదేరి వరంగల్ జిల్లా అబ్బాయిపాలెం వెళ్ళుతారు. తరువాత మహబూబాబాదుకు వెళ్ళి 25వ తేదీన మధ్యాహ్నం 12 న్నర గంటలకు హైదరాబాదుకు చేరుతుంటారు.

ధర్మాదాయాలు, సహకార శాఖల మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి డిసెంబర్ 10 వ తేదీన రాత్రి 8-15 గంటలకు బయలుదేరి విజయవాడ వెళ్ళుతారు. తరువాత తెనాలి, గుంటూరులలో పర్యటించి డిసెంబరు 13 వ తేదీ ఉదయం 5-35 గంటలకు రాజధానికి తిరిగి వస్తారు. తిరిగి డిసెంబరు 15 వ తేదీ ఉదయం 11గంటలకు బయలుదేరి భద్రాచలం వెళ్ళుతారు. డిసెంబరు 19 వ తేదీన మధ్యాహ్నం 1 గంటకు రాజధానికి తిరిగి వస్తారు.

వ్యవసాయ శాఖామంత్రి శ్రీ పి. రంగారెడ్డి డిసెంబరు 9వ తేదీన మధ్యాహ్నము 2 గంటలకు బయలుదేరి కోదాడువెళ్ళి అదేరోజురాత్రి 10-30 గంటలకు నగరానికి చేరుకుంటారు.

మునిసిపల్ పరిపాలనా శాఖా మంత్రి శ్రీ మందుముల నరసింగరావు డిసెంబర్ 10 వ తేదీ సాయంత్రము 8 గంటలకు బయలుదేరి జడ్చర్ల మీదుగా కల్వకుర్తి వెళ్ళుతారు. పిమ్మట తల కొండపల్లికికూడావెళ్ళి డిసెంబరు12వ తేదీ రాత్రి 7 గంటలకు హైదరాబాదుకు తిరిగి వస్తారు.

.....

న్యూఢిల్లీ, డిసెం 8

ఈ సంవత్సరం జులైవరకు టికెట్ కొండిశీకులపై భారత ప్రభుత్వము ఖర్చుచేసిన మొత్తం రు. 70 లక్షలని నేడు లోకసభలో తెలుపబడింది.

సెంట్రల్ రైల్వే

నోటీసు

తిరుగు ప్రయాణముకై బెర్తుల రిజర్వేషన్

స్టార్టింగ్ స్టేషన్‌లు మరియు బాట్ స్టేషన్‌ల నుండి రిటర్న్ జర్నీకై బెర్తుల ఎయిర్ కండిషన్డ్ మరియు ఫస్ట్‌క్లాస్‌లో రిజర్వుచేసుకొనదలచేవారికి సెంట్రల్ రైల్వే ఇప్పుడు క్రొత్త పద్ధతిని ప్రవేశపెడుతున్నది. టికెట్‌లు ఇస్యూ చేయబడిన స్టేషన్‌లకుతిరిగి ప్రయాణముచేసేందుకు వీలుగా రైల్వే వారు ఈ మధ్య టికెట్ల అమ్మేపర్పాట్లు చేశారు.

ఇప్పుడు అమలులో ఉన్న పద్ధతి ప్రకారం రానుపోను ఛార్జీలు కాక అదనముగా రు. 2/- చార్జీ చేసి రిటర్న్ జర్నీ క్లాస్ పేపర్ టికెట్లు ఇవ్వబడుతున్నవి. ఈ అదనముగా తీసుకొనే రెండు రూపాయలు చెల్లిగామ్ ఇవ్వడానికి తదితర ఖర్చులకు సంబంధించినది. ప్రయాణీకులనుండి ప్రతిరిక్విజిషన్ కై వారికి ఎన్ని బెర్తులు కావలసి ఉన్నా ఈ అదనపు చార్జీ తీసుకోబడుతుంది. ఈ మొత్తం ఎట్టి పరిస్థితుల్లోను వాపస్ ఇవ్వబడదు.

బయలుదేరు స్టేషన్ లో చేసే ప్రయాణీకుడు తిరుగు ప్రయాణముకై రిజర్వేషన్‌ను క్యాన్సిల్ చేసుకోదలుస్తే లేక పోను రానుగూడ రిజర్వేషన్ అక్కరలేనిచో ప్రయాణము ఒక్కంటికి క్యాన్సిలేషన్ ఫీజును తీసుకొని మిగతా డబ్బు వాపస్ చేయబడుతుంది.

బాట్ స్టేషన్‌లకై

బాట్ స్టేషన్‌లకై రిజర్వేషన్ కొరకు సాధారణ లేక టెలిగ్రాఫ్ మనిఆర్డరు ద్వారా ప్రయాణీకుడు ఆ యొక్క స్టేషన్ మాస్టరుకు రిజర్వేషన్‌కై ఎయిర్‌కండిషన్డ్ టికెటు అయిన రు. 42 ఫస్టుక్లాస్ టికెట్ అయిన రు. 22 పంపాలి. మని ఆర్డరు ఫారములో తన పేరు ఏ తేదీన ఏ రైలులో ప్రయాణము చేయదలచినది ఏ స్టేషన్‌కు రిజర్వేషన్ కావలసినది తెలుపాలి. అందు తన అడ్రసు గూడా వ్రాయాలి. రైళ్ళు బయలుదేరే షెడ్యూలు టయిముకు కనీసం రెండు గంటల ముందైనా ప్రయాణీకులు అక్కడ ఉండాలి. తమ వెంట మనిఆర్డరు పోస్టల్ రసీదు ఉంచుకోవాలి. దానిని తీసుకొని బుకింగ్ క్లర్కు సరైన టికెటును ఆ ప్రయాణానికై ఎయిర్‌కండిషన్డుకైతే రు. 40, మొదటి తరగతికైతే రు. 20 మినహాయించుకొని మిగతా డబ్బు తీసుకొని ఇస్తాడు.

(i) ఈ రైల్వే పై స్టేషన్‌లలో రిజర్వేషన్ టికెట్లు ఇస్యూ చేయరింటెండెంట్ బడిన టికెట్లు (రీఫండ్స్) కొంత భాగం సెంట్రల్ రైల్వే, వాడుకొని బొంబాయి ఇక్కడి స్టేషన్ వి. టి. లలో సరెండర్ చేసినచో

(ii) ఇతర రైల్వేల స్టేషన్ లలో ఇస్యూ చేయబడిన టికెట్లు కొంత భాగంవాడుకొని ఈ రైల్వే స్టేషన్ లలో సరెండర్ చేసినచో

(ii) డిప్యూటి చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ (టి. ఎ.) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాదు.

హైదరాబాద్ టెలిఫోన్ విభాగం

ముఖ్య ప్రకటన

1961 డిశంబర్ 9 వ తేదీ సా॥ 3-0 గంటల నుండి "2" తో ప్రారంభమయి వున్న నాలుగు అంకెల నెంబర్లన్నియు "32" తో ప్రారంభమయి ఐదు అంకెల నెంబర్లుగా మార్చబడును. ఉదాహరణ: ఫోన్ నెం. 2000 గలది 32000 కు మార్చబడును మరియు 2999 గలది 32999 కు మార్చబడును.

సెక్రెటేరియట్ PBX బంక్షన్ నెంబర్లు 35261 (పదిలైన్లు) (30111 ఇరవై లైన్లకు) మార్చబడినది అదనముగా గౌలిగూడ ఎక్స్ఛేంజ్‌లో పనిచేయుచున్న కొన్ని టెలిఫోన్లు అవసరమైన నెంబరుమార్పులతో సైఫాబాద్ ఎక్స్ఛేంజికి మార్చుచేయబడును.

వివరములకు ప్రస్తుత టెలిఫోన్ డైరెక్టరీని చూడండి.

DA-1622(9)/61.

నేటి రాత్రి నేటి రాత్రి

వేలాది ప్రేక్షకులు పొగడుచున్న వినోదరస చిత్రం.

శేఖర్ ఫిల్మ్స్:

చిన్నన్న శపథం

(తెలుగు)

దర్శకత్వం: టి. ప్రకాశరావు.
(ఇల్లరికం ఖ్యాతి)

తా: బి. సరోజాదేవి, జెమినీగణేశన్, నంబియార్.

కమల్ అజంతా
హైదరాబాద్. సికింద్రాబాద్.
ఆటలు: 2-30, 6-00 మరియు 9-30.

—అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల.

4 వ సంయుక్త వారము

రఘురామ్ ఫిల్మ్సు:

తండ్రులు కొడుకులు

(తెలుగు)

భర్తప్రేమ అత్తవారి ఆదరణ ఇంతకన్నా ఆడవాళ్లు కోరుకునేదేముంది?

వాణిగా నూతననటి శారదనటన అత్యద్భుతమని సర్వజనాభిప్రాయం. తప్పక చూడండి.

ఆ వీర గగారిన్ గగన విహారము లోకాలనే అహాయని పించెన్! ఇలాంటి మరి ఎ పద్యాలతోను "ఓటంట దిబ్బయ్య బావను- గెల్చివస్తానంట దేశ సేవకు" హాయినిచ్చి ఉత్సాహం కల్గించే పాటలతోను నిండిన చిత్రం

తా॥ కృష్ణకుమారి, కాంతారావు, పద్మనాభన్, గుమ్మడి, చలం, ప్రభాకరరెడ్డి (హైదరాబాద్) నూతన నటి "శారద"

దీపక్ -హైదరాబాద్ రాజేశ్వర్ -సికిందరాబాద్ లక్ష్మి -వరంగల్

రెండు థియేటర్లలోను 3 ఆటలు: 3-00, 6-15, 9-30. —వాణీ ఫిల్మ్స్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

Edited Printed and Published by N. Narothan Reddy M. A. for the Golconda Publication Ltd. Golconda Printing Press Hyderabad a P